చెరువులు ఆక్రమిస్తున్నారు.. చారిత్రక నాలాలు కబ్జాచేస్తున్నారు.. కాపాడాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం, అమ్ముడు పోతున్నారు..అనడానికి అనేక నిదర్శనాలు ఉన్నాయి.. బహుదూర్‌పల్లి బాబాఖాన్ లేక్‌ఐడి నెం.2856 చెరువు నాలాపై ప్రైమార్క్ ఎ-బ్లాక్ హైరైజ్ టవర్ సాక్ష్యంగా ఉంది.. దుండిగల్ విలేజ్ లేక్‌ఐడి నెం.2811 చిన్నదామెర చెరువు 'ఎఫ్‌టిఎల్ బఫర్' జోన్‌లో 08-20 ఎకరాల్లో "ఎంఎల్ఆర్ఐటిఎం" కళాశాల భవనాలు ఉన్నట్టు గుర్తించి వారం రోజులు హడావుడి చేసి, సైలెంట్ అయ్యారు.. తాజాగా దుండిగల్ విలేజ్ లేక్‌ఐడి నెం.2875 పెద్దచెరువులో 'వజ్ర' కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించిన విల్లాలు గుర్తించి ఏడాది దాటినా చర్యల్లేవు.. తాజాగా సర్వే నిర్వహించిన శాఖలు నివేదిక బయటకు రాకుండా కాలయాపన..? గాగిల్లాపూర్ గ్రామం లేక్‌ఐడి నెం.2815 కొతినార్ చెరువు కట్టను ఆక్రమించిన కాసాగ్రాండ్‌పై చర్యలు పెండింగ్.. బాచుపల్లి లేక్‌ఐడి నెంబర్ 2821 బిన్ చెరువు (భైరోని, పెద్దచెరువు)లో బరితెగించి అక్రమ కట్టడాలు.. దాదాపు 9 నెలల క్రితమే, హైడ్రా కమిషనర్‌కు, నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌కు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లేఖ రాసినా..? చర్యలు శూన్యం.. మరో దారుణమైన విషయం బౌరంపేట్ లేక్‌ఐడి నెంబర్ 2824 రామాజీ కుంట చెరువు విస్తీర్ణం 15 ఎకరాల పైచిలుకు ఉండగా, కార్పోరేట్ సంస్థలకు అమ్ముడు పోయిన వ్యవస్థలు 11 ఎకరాలకు కుదించి, పాతవి తొలగించి, నూతన మ్యాప్‌లను హెచ్ఎండిఏ లేక్స్ వెబ్‌సైట్‌లో పెట్టడం గమనార్హం.. వారం పది రోజుల్లో పరిష్కరించాల్సిన చెరువుల కబ్జాల సమస్యలు ఏళ్ళ తరబడి ఆలస్యానికి కారణం..? అధికార యంత్రాంగమే సమాధానం చెప్పాలి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 23:

- చట్టాలు అమలు చేయలేకపోతే రూపొందించడం దేనికి..?
- అక్రమమని తెలిసినా కాలయాపన దేనికి..? జేబులు నింపుకునే ప్రక్రియనా..?
- చర్యలు చేపట్టడానికి చట్టాలు, నిబంధనలు పనికిరాకపోయినా.. ముడుపులకు ఓకేనా..?
- దొడ్డిదారిలో సక్రమం చేసుకునే వెసులుబాట్లకు సవాలక్ష కారణాలా..?
- స్థానిక రెవెన్యూ వ్యవస్థ అదేతీరు.. సంబంధిత నీటిపారుదల శాఖ అదే ధోరణి..?
- అవినీతి అధికారులకు ముడుపులు ఇచ్చుకునే స్థోమత ఉంటేనే సహకారమా..?

## పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

# చెరువుల కబ్జాలపై..!
# మరుగున పడుతున్న చర్యలు...!


'వజ్ర' కన్‌స్ట్రక్షన్ చెరువు కబ్జాపై సర్వేకు వెళ్ళిన రెవెన్యూ, ఇరిగేషన్..

'సర్వే'ల'తో అక్రమమని తేలుస్తూ..! 'రివైజ్డ్' ప్రక్రియతో సక్రమం చేసేందుకా..?

- దుండిగల్-బాచుపల్లి మండలంలో అన్యాక్రాంతం అవుతున్న చెరువులు..
- కాపాడేవారే కట్టపెట్టే యత్నం..? అధికారుల ముసుగులో అక్రమార్కుల కంటే హీనమా..?
- దుండిగల్ చిన్నదామెర లేక్‌ఐడి నెం.2811 చెరువులో 08-20 ఎకరాలు కబ్జా నిర్ధారణ..
- దుండిగల్ విలేజ్ లేక్‌ఐడి నెం.2875 పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్‌లో 'వజ్ర' కబ్జా..!
- గాగిల్లాపూర్ గ్రామం లేక్‌ఐడి నెం.2815 కొతినార్ చెరువు కాసాగ్రాండ్ ఆక్రమణ..
- బాచుపల్లి విలేజ్ లేక్‌ఐడి నెం.2821 బిన్ చెరువు (భైరోని-పెద్దచెరువు)లో నిర్మాణం..
- దుండిగల్ బౌరంపేట్ గ్రామ పరిధి లేక్‌ఐడి నెం.2824 రామాజీ కుంట కుదింపు..

వివరాలు 3లో..


దుండిగల్ పెద్దచెరువు ఎఫ్‌టిఎల్ బఫర్‌లో 'వజ్ర' విల్లాలు..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## బాచుపల్లి 'బిన్' చెరువు కబ్జాపై కేసు నమోదు..!

- ఈనెల 18న బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసునమోదుకు ఇరిగేషన్ ఫిర్యాదు..
- ఫిర్యాదు చేసి 6 రోజులు అయినా ఎఫ్ఐఆర్ కాలేదన్న ఏఈఈ..
- బహుశా కేసు దర్యాప్తు చేస్తున్నారు కావచ్చని భావిస్తున్న అధికారులు..




- ఈ ఏడాది జనవరిలో పనులు నిలిపివేసి హైడ్రాకు,సిఎంసికి, చర్యలకు ఇరిగేషన్ లేఖ..
- హైడ్రా చర్యలు చేపట్టక పోవడంతో.. దర్జాగా నిర్మాణ పనులు చేపడుతున్న కబ్జాదారులు..
- అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించని అధికారులు..
- బిన్ చెరువులో అక్రమ నిర్మాణం పనులపై ఈనెల 3న 'పెన్ పవర్' దినపత్రికలో శీర్షిక..
- 6 రోజుల క్రితం (18న) పియస్‌లో కంప్లైంట్ చేసినట్టు ఇరిగేషన్ అధికారులు వెల్లడి..

-5 లో

## 2028 నాటికి 'ఎస్ఎల్‌బీసీ' పూర్తి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనుల్లో పురోగతి సాధించామని, 2028 నాటికి పనులు పూర్తిచేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. నల్గొండ క్లబ్‌లో రూ.2 కోట్లతో నిర్మించిన అతిథి గృహాన్ని మంత్రి ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. 'సీఎం రేవంత్‌రెడ్డి హామీ మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేస్తాం. నల్గొండలో రూ.900 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాత టౌన్ హాల్‌లో రూ.10 కోట్లతో లైబ్రరీపనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు.

# చెరువుల కబ్జాలపై..! మరుగున పడుతున్న చర్యలు..!



దుండిగల్ లేక్ఐడి నెం.2811 చిన్నదామెర చెరువులో ఇంజనీర్ కళాశాల భవనం..(ఫైల్‌ఫొటో)



2024 ఫిబ్రవరి 17న దుండిగల్ చిన్నదామెర చెరువు కబ్జాను పరిశీలిస్తున్న న్యాయ నిపుణుల కమిటీ.. (ఫైల్‌ఫొటో)

## గాగిల్లాపూర్ కొతినార్ చెరువు కట్ట ధ్వంసం..

దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ గ్రామ పరిధిలోని కోతినార్ చెరువు కట్ట (బండ్)ను ధ్వంసం చేసి, అక్రమంగా రహదారి ఏర్పాటు చేసినట్లు, ఇరిగేషన్, రెవెన్యూ, జాయింట్ సర్వేలో గుర్తించి, "కాసా గ్రాండ్ సియెర్రా వెంచర్'పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని దుండిగల్ తహశీల్దార్ ఎన్.రాజేశ్వర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.. లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం, జూన్ 1న రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలో కాసా గ్రాండ్ సియెర్రా వెంచర్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కోతినార్ చెరువు కట్ట వెడల్పును పెంచుతూ బీటీ రోడ్డు వేసినట్లు, మరోవైపు రహదారి కోసం గ్రావెల్ తవ్వకాల ద్వారా చెరువు కట్టను దెబ్బతీసాయని గుర్తించినట్లు అధికారులు పేర్కొన్నారు.. అదేవిధంగా చెరువు కట్టకు ఆనుకుని ఉన్న ప్రాంతం నుంచి సంస్థ తమ ప్రైవేట్ భూముల్లోకి రహదారి ఏర్పాటు చేసినట్లు కూడా తనిఖీలో బయటపడినట్లు లేఖలో పేర్కొన్నారు..





బహుదూర్‌పల్లి చెరువు నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్..(ఫైల్‌ఫొటో)

## 'వజ్ర' ఆక్రమణలో దుండిగల్ పెద్దచెరువు..

ఇరిగేషన్ శాఖలో అధికారుల కొరత కారణంగా వస్తున్న ఆరోపణలు ఉన్నప్పటికీ..! చెరువులు ఆక్రమణకు గురికావడంలోనూ సంబంధిత అధికారులే కీలకపాత్ర పోషిస్తున్నారని విమర్శలు లేకపోలేదు.. గండిమైసమ్మ-దుండిగల్ మండలం దుండిగల్ గ్రామ పరిధిలోని లేక్ఐడి నెం.2875 చెరువు వ్యవహారంలో 'వజ్ర నిర్మాణ సంస్థ' బఫర్ జోన్‌లో నిర్మాణాలు ఉన్నాయా లేవా అన్నది మాత్రమే కాదు.. నిర్మాణాలు జరుగుతున్న విషయం అధికారులకు ముందే తెలిసినా..! ఎందుకు అడ్డుకోలేక పోయాయి..? ఇరిగేషన్ ఎన్వోసి లేకుండా హెచ్ఎండీఏ అనుమతులు ఎలా లభించాయి..? లేఖలు రాసిన తర్వాత ఏడాది పాటు సంబంధిత శాఖలు ఎందుకు మౌనం పాటించాయి..? అన్న ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి.. చెరువులు, కుంటలు, నాలాలు, సమీపంలో ఉన్నట్లయితే.. నిర్మాణాలకు ఇరిగేషన్ శాఖ నుంచి "నో అబ్జెక్షన్ సర్టిఫికెట్" (ఎన్వోసి) తప్పనిసరి తీసుకోవాలి.. దుండిగల్ లేక్ఐడి నెం.2875 పెద్ద చెరువును ఆనుకుని, వజ్ర నిర్మాణ సంస్థ చేపడుతున్న విల్లాల ప్రాజెక్టుకు ఇరిగేషన్ శాఖ నుంచి ఎన్వోసి లేకుండానే హెచ్ఎండీఏ నిర్మాణ అనుమతులు జారీ చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.. రెవెన్యూ, ఇరిగేషన్, సిఎంసి దుండిగల్, హెచ్ఎండిఏ అధికారులకు తెలిసే, 'వజ్ర' అక్రమ ప్రాజెక్టు కొనసాగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. 2025 మే 19న 'వజ్ర' నిర్మాణ సంస్థను సందర్శించిన నీటిపారుదల శాఖ పారదర్శక పరిశీలన చేయలేదని తెలుస్తోంది.. నాలుగు విల్లాలు, క్లబ్ హౌస్ పెద్ద చెరువు బఫర్‌లోకి వస్తున్నట్లు ఏడాది క్రితమే గుర్తించిన అధికారులు.. అసలు ఇరిగేషన్ 'ఎన్వోసి' ఉందో లేదో పరిశీలించలేదని స్పష్టమవుతుంది.. ఏడాది తర్వాత మున్సిపల్ నోటీసులతో ఎన్వోసి లేదని తెలుసుకున్నారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు లేఖలు రాసిన ఇరిగేషన్ డీఈఈ.. బఫర్ జోన్ ఏ మేరకు ఆక్రమణకు గురవుతోంది..? ఏ సర్వే నంబర్లు ప్రభావితం అవుతున్నాయి..? సంబంధిత "అక్షాంశ-రేఖాంశ" లాంటి కీలక వివరాలు, లేఖలో పేర్కొనక పోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఇరిగేషన్ నుంచి 'ఎన్వోసి' లేదన్న విషయాన్ని కూడా, పరిశీలించలేదంటే, సంబంధిత అధికారులు మామూళ్ళ మత్తులో తూతూ మంత్రపు లేఖను రెవెన్యూ-మున్సిపల్ శాఖలకు అందజేసినట్టు తేటతెల్లం అవుతుంది..

## చిన్నదామెర చెరువులో 'ఐఏఆర్ఇ' 'ఎంఎల్ఆర్ఐటిఎం'..!


మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ-దుండిగల్ మండలం దుండిగల్ విలేజ్ లేక్ఐడి నెంబర్ 2811 చిన్నదామెర చెరువు కబ్జాపై ఆరంభ శూరత్వం ప్రదర్శించిన యంత్రాంగం..! దాదాపు రెండున్నర ఏళ్ళుగా సైలెంట్‌గా ఉంది.. 2024 ఫిబ్రవరి 17న దుండిగల్ గ్రామంలోని చిన్నదామెర చెరువు కబ్జాపై హైకోర్టు ఆదేశాలతో న్యాయ నిపుణుల బృందం, డిప్యూటీ సోలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ప్రవీణ్ కుమార్..! అప్పటి 'జిపి' శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం, దుండిగల్ రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సందర్శించి పరిశీలించారు.. చెరువులోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు చెందిన కళాశాలలు ఉన్నట్టు గుర్తించారు.. సర్వే నిర్వహించి 8-20 ఎకరాలు కబ్జాకు గురైనట్లు నిర్ధారించారు.. భారీ పోలీస్ భద్రతతో కూల్చివేతలతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.. జిల్లా కలెక్టర్, ఆర్డీవో సహా నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.. దాదాపుగా కురుక్షేత్రం యుద్ధ వాతావరణం నెలకొన్నది అనడంలో అతిశయోక్తి కాదు..ఇదంతా 2024 ఫిబ్రవరి 17 నుండి 5-6 రోజులపాటు అధికార యంత్రాంగం శూరత్వం ప్రదర్శించింది.. ఏమైందో ఏమోకానీ..! 8-20 ఎకరాల చెరువు కబ్జాపై చర్యల ప్రస్తావనే లేకపోవడం గమనార్హం..




ప్రైమార్క్ టవర్ కింద కబ్జాకు గురైన లేక్ఐడి నెం.2856 చెరువు నాలా ఇదే.. (ఫైల్‌ఫొటో)

- 3 పేజి తరువాయి


గండిమైసమ్మ-దుండిగల్, బాచుపల్లి మండలాల్లో చెరువుల కబ్జాలపై చర్యలు తీసుకోకుండా, మరుగున పడిపోతున్నాయి.. ప్రతి చెరువులో బలిసినోళ్ళే ఆక్రమణలో ఉండటం, చర్యలకు ఆటంకానికి కొంత కారణంగా అనిపించినా..! సంబంధిత అధికారుల చేతివాటం కూడా లేకపోలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.. ఈ మొత్తం కబ్జాలకు 'కామన్'గా వినిపించే ప్రశ్న ఒక్కటే..! ఇప్పటి వరకు ఆక్రమణలు తొలగించి స్వాధీన పరుచుకున్న దాఖలాలు ఉన్నాయా..? అధికారులు చేసిన ఒక తప్పును సమర్ధించు కోవడానికి, మరో పది తప్పులు చేస్తున్నారు.. తమ సహచర అధికారులను కాపాడే ప్రయత్నంలో తప్పుడు నివేదికలు సృష్టించి చివరికి అక్రమార్కులకే చెరువులు, నాలాలు పట్టం కడుతున్నారు.. అందుకు ప్రత్యేక నిదర్శనమే దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి విలేజ్ లేక్ఐడి నెం.2856 చెరువు నాలాను 17 గుంటలు (2000 గజాలు) కబ్జాచేసిన "ప్రైమార్క్ నిర్మాణ సంస్థ" ఎ-బ్లాక్ హైరైజ్ టవర్ నిర్మాణం చేపట్టింది.. ఒక మండల్ సర్వేయర్ చేతివాటం, తప్పుడు సర్వే స్కెచ్ మ్యాప్‌తో, ప్రైమార్క్-1 వెంచర్‌కు హెచ్ఎండిఏ అనుమతులే లభించాయి అనడంలో సందేహం లేదు.. ఆ ఒక్క పొరపాటు, రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండిఏ, ఇరిగేషన్ అధికారులను తప్పుల మీద తప్పులు చేయించి, నాలా అలైన్‌మెంట్‌ను మార్చారని బాధితులు హైకోర్టును ఆశ్రయించారు.. హాస్యాస్పద విషయం ఏమిటంటే, కబ్జాచేసినదాన్ని విక్రయించి తిలాపాపం తలాపిడికెడుగా పంచినోడు కబ్జాదారుడు.. భవిష్యత్తు వరద విపత్తుల నుండి ప్రజలను కాపాడేందుకు, సొంత ఖర్చులతో హైకోర్టును ఆశ్రయించి విసిగి వేసారి పోయినోళ్ళు బాధితులు.. చివరికి నాలా కబ్జాదారునికి సహకరించినోళ్ళు గ్రామంలోనే కొందరట.. అందుకే ఇంటిదొంగను ఈశ్వరుడే పట్టుకోలేడని సామెత ఇలాంటి వాళ్ళకోసమే కాబోలు..




బౌరంపేట్ రామాజీకుంట చెరువు స్థలాన్ని కుదించి, దాదాపు 4-5 ఎకరాలు కబ్జా అనంతరం.. కొత్త మ్యాప్..



గాగిల్లాపూర్ కొతినార్ చెరువు వద్ద రెవెన్యూ, ఇరిగేషన్ సర్వే నాటి.. (ఫైల్‌ఫొటో)



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

| From | To |
| --- | --- |
| Sri. N.Rajeshwar Reddy, Tahsildar, Gandimaisamma-Dundigal Mandal. | The Station House Officer, Police Station, Dundigal. |

Lr.No. B/577/2026, Dated:22.06.2026.

Sir,

Sub:- Government Lands - Gandimaisamma-Dundigal Mandal - Dundigal & Gagillapur Village- Kothinaru Cheruvu - Illegally damaged Kothinaru Cheruvu Bund - Notice Issued - to take necessary action-Regarding.

Ref: - 1. Report of the Mandal Girdawar, Gandimaisamma-Dundigal Tahsil, Dated: 18.05.2026.
2. This office Notice No.B/577/2026,dated:01.06.2026 issued to M/S Casa Grand Sierra venture.
3. Reply to this office Notice by Casa Grand Hyderwise Private Limited, dated:04.06.2026.

*****

I invite attention to the subject & reference cited, wherein a joint inspection was conducted on 01.06.2026 along with the Dy.EE, Irrigation Department and AEE, irrigation Dept., on the developmental activities made by M/s Casa Grand Sierra Venture. During our inspection it is noticed that, the said Firm has laid BT road extending the width of the bund of Kothinaru Cheruvu and also at other end of the bund, the bund was damaged by excavating gravel and forming for road access. Also, during our inspection it is noticed that abutting to the bund they have formed road into their private lands.

Accordingly, a notice has been issued to M/s Casa Grand Sierrra Venture vide this office notice No.B.577/2026, dated:01.06.2026 requesting to produce valid permissions for the developmental activities made as mentioned in supra para.


In reply, to this office notice, M/s Casa Grand Hyderwise Private Limited has submitted that the bund portion of Kothinaru Cheruvu has not been disturbed by them and that they are in position of the NOC issued by the Irrigation department and final layout approved by the HMDA and enclosed the copies of permissions given by HMDA along with copy of layout.

As could be seen from the layout, there is no approach road shown from the bund to the applicant's land and also no permissions were issued for excavation of Gravel duly damaging the bund on other side.

In view of the above, there appears to be clear violation made by M/s Casa Grand Sierra Venture as against the permissions issued.

(cntd.Pg2)

కాసాగ్రాండ్ నిర్మాణ సంస్థపై దుండిగల్ తహశీల్దార్ కేసు నమోదుకు ఫిర్యాదు.. 2026 జూన్ 22..




బౌరంపేట్ రామాజీ కుంట చెరువు 15 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన పాత మ్యాప్..

బాచుపల్లి 'బిన్' చెరువులో దర్జాగా పనులు..






ఈనెల 3న పెన్ పవర్ వార్తా కథనం..




# బాచుపల్లి 'బిన్' చెరువు కబ్జాపై కేసు నమోదు..!

- ఈ ఏడాది జనవరిలో పనులు నిలిపివేసి హైడ్రాకు,సిఎంసికి, చర్యలకు ఇరిగేషన్ లేఖ..
- హైడ్రా చర్యలు చేపట్టక పోవడంతో.. దర్జాగా నిర్మాణ పనులు చేపడుతున్న కబ్జాదారులు..
- అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించని అధికారులు..
- బిన్ చెరువులో అక్రమ నిర్మాణం పనులపై ఈనెల 3న 'పెన్ పవర్' దినపత్రికలో శీర్షిక..
- 6 రోజుల క్రితం (18న) పియస్‌లో కంప్లైంట్ చేసినట్టు ఇరిగేషన్ అధికారులు వెల్లడి..

- ఈనెల 18న బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసునమోదుకు ఇరిగేషన్ ఫిర్యాదు..
- ఫిర్యాదు చేసి 6 రోజులు అయినా ఎఫ్ఐఆర్ కాలేదన్న ఏఈఈ..
- బహుశా కేసు దర్యాప్తు చేస్తున్నారు కావచ్చని భావిస్తున్న అధికారులు..

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్


సిఎంసి బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 23:
సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నిజాంపేట్ సర్కిల్-58, పరిధి బాచుపల్లి లేక్ఐడి నెంబర్ 2821 'బిన్' చెరువు(బైరోని- పెద్దచెరువు)లో అక్రమ నిర్మాణం విషయమై ఈఏడాది జనవరిలో సిఎంసి జోనల్ కమిషనర్ తోపాటు, హైడ్రా కమిషనర్‌కు చర్యలు తీసుకొనుటకు ఇరిగేషన్ అధికారులు జనవరి 23న లేఖను పంపించారు.. దాదాపు 8 నెలలు గడిచినా, చర్యలు తీసుకోక పోవడంతో, ఇదే అదనుగా భావించిన, కబ్జాదారులు దర్జాగా పనులు చేపడుతున్నారు.. దీంతో 'పెన్ పవర్' దినపత్రికలో ఈనెల 3న "బాచుపల్లి 'బిన్' చెరువులో.. అక్రమ నిర్మాణం" పనులు అంటూ, ప్రత్యేక కథనం ప్రచురితమైంది.. వార్తా కథనాలతో సంబంధిత నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా, 6 రోజుల క్రితం నీటిపారుదల శాఖ అధికారులు, నిర్మాణ దారులపై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేసినట్టు ఏఈఈ రవికుమార్ 'పెన్ పవర్ ప్రతినిధి'తో తెలిపారు.. అయితే బాచుపల్లి, నిజాంపేట్, దుండిగల్, కుత్బుల్లాపూర్ మరికొన్ని ప్రాంతాల్లో, ఎలాంటి చెరువులైనా, చెరువు నాలాలైనా కబ్జాదారులు అత్యంత సులువుగా కబ్జాలకు పాల్పడటం సర్వసాధారణం అంటూ ఆరోపిస్తున్నారు.. చర్యలు చేపట్టకుండా నాయకుల సిఫార్సులు కూడా చేయించడం, ఇక్కడ ఇదంతా మామూలే అంటూ సర్వత్రా వ్యంగ్యారోపణలు వెల్లువెత్తుతున్నాయి..

## 'బిన్' చెరువు కబ్జాను గుర్తించింది ఇలా..

ఈ ఏడాది '2026 జనవరి 9'న సంబంధిత శాఖకు ఫిర్యాదు ఓ అందడంతో అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.. హ్యాండ్‌హెల్డ్ జిపిఎస్ సాయంతో నిర్వహించిన సర్వేలో, ఆర్‌సీసీ భవనం పునాదులు, ప్రహరీ గోడ నిర్మాణం మొత్తం, చెరువు ఎఫ్‌టీఎల్, 30 మీటర్ల బఫర్ జోన్‌లోనే జరుగుతున్నట్లు నిర్ధారించారు.. బిన్ చెరువు 33.281 ఎకరాల ఎఫ్‌టిఎల్ విస్తీర్ణం కలిగిన నోటిఫైడ్ చెరువని, జి.ఓ.ఎం.ఎస్. నెం.168, తేదీ 07-04-2012 ప్రకారం 10 హెక్టార్లకు పైబడిన చెరువులకు, బఫర్ జోన్ తప్పనిసరి 30 మీటర్లు వర్తిస్తుందని, లేఖలో పేర్కొన్నారు.. ఇందుకు సంబంధించిన జిపిఎస్, గూగుల్ మ్యాప్ ఆధారాలను కూడా నివేదికకు జత చేశారు.. తెలంగాణ ఇరిగేషన్ చట్టం, 1357 ఫస్లీ నిబంధనలను ఉల్లంఘించి, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలు, ఆక్రమణలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. వెంటనే నిర్మాణాలు నిలిపివేసి, అనుమతులు రద్దు చేయడం తోపాటు, ఆక్రమణలను తొలగించి చెరువును పరిరక్షించాలని హైడ్రా, జీహెచ్‌ఎంసీ (సిఎంసి) అధికారులకు జనవరి 23న లేఖ ద్వారా తెలియజేశారు..

చెరువుల ఆక్రమణలు అయినా.. అక్రమ నిర్మాణాలు అయినా చర్యలు అనేవి ఉండకపోవచ్చు.. ఎందుకంటే బాచుపల్లిలో 'రుద్ర' కన్‌స్ట్రక్షన్ సంస్థ నిర్మిస్తున్న ఓ అక్రమ నిర్మాణం వ్యవహారంలోనూ, అధికారుల విధుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. బాచుపల్లి బిన్ చెరువులో నిర్మాణం ఉన్నట్టు ఎనిమిది నెలల క్రితమే చెరువు కబ్జాను నిర్ధారించిన నీటిపారుదల శాఖ అధికారులు, చర్యలు చేపట్టాలని, సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌కు, హైడ్రా కమిషనర్‌కు లేఖ ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం.. ఇదే అదనుగా కబ్జాదారుడు దర్జాగా పనులు చేస్తుంటే.. ఇరిగేషన్ అధికారులు 6 రోజుల క్రితమే కేసునమోదుకు ఫిర్యాదు చేశారు.. పోలీస్ కేసులు అయినా పెడతారా..? లేక ఏదోఒక నాయకునితో ఫోన్‌లు, సిఫార్సులు చేయిస్తారా వేచిచూడాలి.

బాచుపల్లి బిన్ చెరువు కెడస్టల్ మ్యాప్..




## ఇరిగేషన్ శాఖ నుండి సిఎంసి, హైడ్రాకు లేఖ..

నిజాంపేట్ సర్కిల్-58, సిఎంసి బాచుపల్లి గ్రామ పరిధిలోని 'బిన్' చెరువు (లేక్ఐడి నెం.2821) ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టిఎల్) 30 మీటర్ల చెరువు బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్నట్లు నీటిపారుదల శాఖ అధికారికంగా గుర్తించింది.. నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయడం తోపాటు, ఇప్పటికే ఏవైనా అనుమతులు జారీ చేసి ఉంటే వాటిని రద్దు చేయాలని కోరుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ డివిజన్ నెం.1, హైదరాబాద్ Lr.No. EE/Irrg Divn No.1/HYD/DB/DEE-T/JTO-12026-27/4196, తేదీ: 31-01-2026 ద్వారా హైడ్రా కమిషనర్, జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు(అప్పటికీ ఇంకా సిఎంసి లేదు) అధికారిక లేఖ పంపారు.. ఈ లేఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ సబ్ డివిజన్ నెం.3, మేడ్చల్ విభాగం ఆమోదంతో Lr.No. DEE/ISD No.3/Medchal/2026/951, తేదీ: 12-01-2026 పంపిన నివేదిక ఆధారంగా లేఖను జారీ చేశారు..



బాచుపల్లి బిన్ చెరువులో అక్రమ నిర్మాణ పనులు(ఫైల్‌ఫొటో)



బిన్ చెరువులో గత మే నెలలో ఇలా దర్జాగా పనులు..(ఫైల్‌ఫొటో) చర్యలకు జనవరిలోనే లేఖ..

# ఘనంగా మహాన్ష్ ఆర్య తొట్టెలో వేడుక..

* ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే



హైదరాబాద్ పెన్ పవర్:

మద్నూర్: కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం కొడిచిర గ్రామంలో రామెల్లివార్ కుమ్మరి బాలేశం--పెంటవ్వ దంపతుల కుటుంబంలో ఆనందోత్సాహాల మధ్య మహాన్ష్ ఆర్య తొట్టెలో కార్యక్రమం ఘనంగా జరిగింది. వారి ఏకైక పుత్రుడు పరమేశ్--శైలజ దంపతుల కుమారుడు మహాన్ష్ ఆర్యను జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందించారు.

# బీజేపీ ఓబిసి జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవరకొండవిష్ణు వర్ధన్ చారి



హైదరాబాద్ పెన్ పవర్:

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు దేవరకొండవిష్ణు వర్ధన్ చారి నీ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా నూతన ఉపాధ్యక్షులు దేవరకొండ విష్ణువర్ధన్ చారి మాట్లాడుతూ బిజెపి పార్టీ కోసం తాను చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా పదవి అప్పగించడం చాలా ఆనందంగా ఉందన్నారు తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ కు రాష్ట్ర నాయకులు పాలకుర్తి ఇంచార్జ్ లేగా రామ్మోహన్ రెడ్డి ఓబీసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలుపుల శంకర్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు గౌడ్ పల్లె కుమార్ తొర్రూర్ రూరల్ అధ్యక్షులు గట్టు రాంబాబు అర్బన్ అధ్యక్షులు పైండ్ల రాజేష్ మరియు బిజెపి జిల్లా మండల గ్రామ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు తనకు అప్పగించిన పదవిని వమ్ము చేయకుండా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు

# మన రాష్ట్ర జాతీయ పక్షి వరంగల్ దర్శనం




హైదరాబాద్ పెన్ పవర్:

పుట్ట గణేష్ ఎంజీఎం హాస్పిటల్ సమీపంలో పండ్ల వ్యాపారం చేస్తున్నాడు ఇదే క్రమంలో ఈరోజు సాయంత్రం సుమారు 6.30 ప్రాంతంలో తన షాప్ దగ్గరికి జాతీయ పక్షి అయిన నెమలి రావడంతో అతను దానిని సమీప మడ్డవాడ పోలీస్ స్టేషన్ కి తీసుకొని వెళ్ళాడు దీనితో మటవాడ సిఐ ఆదేశాల మేరకు పిసి సుధీర్ కుమార్ దానిని తీసుకొని కాకతీయ జూ పార్క్ అధికారులకు అప్పగించడం జరిగింది.

# బాధిత కుటుంబాలకు బాసటగా మన ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.



హైదరాబాద్ పెన్ పవర్:

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆదివారం ఉదయం చర్లపాలెం గ్రామంలో కీ,శే,లు మేకపోతుల సత్తెమ్మ అకాల మరణం చెందగా వారి మొదటి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షాన ఉంటూ బడుగు బలహీనుల బలోపేతానికి వారి వ్యక్తిగత వికాసానికి తోడ్పాటును,చేయూతనందిస్తుందని, బాధిత కుటుంబాన్ని ఓదార్చి వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

అనంతరం చైర్మన్ రాజయ్య మీడియాతో మాట్లాడుతూ నేటి యువత-రేపటి భవిత అని ప్రజల కోసం ఏర్పడిన ప్రజాస్వామ్య దేశంలో యువత రాజకీయాల్లోకి రావాలని,దేశ భవిత యువత రాజకీయాలపై ఆధారపడి ఉందని,పేద ధనిక లింగ బేధ ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సమాన ఓటు హక్కు కల్పించారని, ఐదు సంవత్సరాలకోసారి, ఎన్నికల నిర్వహణ,రిజర్వేషన్ ప్రక్రియ, నచ్చినవారికి ఓటు వేసే స్వేచ్ఛా హక్కులు కల్పించబడిందని, ప్రజాస్వామ్య పునాదులు మన గ్రామ పంచాయితీలని, ఆర్థిక స్వలంబన బలోపేతానికి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేయనైనదని, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపారమైన నమ్మకంతో, స్థానిక స్వయం పరిపాలన సంస్థల్లో అనుభవం ఉన్న నాకు బాధ్యతలు అప్పగించారని, చిత్తశుద్ధితో ప్రతి మారుమూల గ్రామ పంచాయితీల అభివృద్ధి ధ్యేయంగా వ్యవస్థకు, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబాలకు బాసటగా మన ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది





ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.

హైదరాబాద్ పెన్ పవర్:

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆదివారం ఉదయం చర్లపాలెం గ్రామంలో కీ,శే,లు మేకపోతుల సత్తెమ్మ అకాల మరణం చెందగా వారి మొదటి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షాన ఉంటూ బడుగు బలహీనుల బలోపేతానికి వారి వ్యక్తిగత వికాసానికి తోడ్పాటును,చేయూతనందిస్తుందని, బాధిత కుటుంబాన్ని ఓదార్చి వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

అనంతరం చైర్మన్ రాజయ్య మీడియాతో మాట్లాడుతూ నేటి యువత-రేపటి భవిత అని ప్రజల కోసం ఏర్పడిన ప్రజాస్వామ్య దేశంలో యువత రాజకీయాల్లోకి రావాలని,దేశ భవిత యువత రాజకీయాలపై ఆధారపడి ఉందని,పేద ధనిక లింగ బేధ ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సమాన ఓటు హక్కు కల్పించారని, ఐదు సంవత్సరాలకోసారి, ఎన్నికల నిర్వహణ,రిజర్వేషన్ ప్రక్రియ, నచ్చినవారికి ఓటు వేసే స్వేచ్ఛా హక్కులు కల్పించబడిందని, ప్రజాస్వామ్య పునాదులు మన గ్రామ పంచాయితీలని, ఆర్థిక స్వలంబన బలోపేతానికి రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేయనైనదని, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపారమైన నమ్మకంతో, స్థానిక స్వయం పరిపాలన సంస్థల్లో అనుభవం ఉన్న నాకు బాధ్యతలు అప్పగించారని, చిత్తశుద్ధితో ప్రతి మారుమూల గ్రామ పంచాయితీల అభివృద్ధి ధ్యేయంగా వ్యవస్థకు, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# బంజారుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండగ

హైదరాబాద్ పెన్ పవర్:

గిరిజన మహిళల ఐక్యతకు, సంప్రదాయ పరిరక్షణకు తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల అన్నారు. నర్సింహులపేట మండలంలోని గ్యామా తండా గ్రామంలో తీజ్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై తీజ్ పండుగ విశిష్టతను, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కొనియాడారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. తీజ్ పండుగ గిరిజన మహిళల ఆధ్యాత్మిక విశ్వాసానికి, కుటుంబ సౌభాగ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. తండాల్లో సంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి,



సమన్వయ కమిటీ చైర్మన్ దస్రునాయక్, మాజీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్, సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్, ఉప సర్పంచులు కాసా యాకన్న, నవీన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్, భూక్యా హరిలాల్, అలవాల శీను, యాదగిరి, నిమ్మల శ్రీను, గాడిపల్లి నాగముని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తండా పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# తిరుమలాపురం వాసుల నూతన గృహప్రవేశ వేడుకలో సందడి.



హైదరాబాద్ పెన్ పవర్: చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన గోదా రవీందర్--సుజాత దంపతులు హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్ఎస్ పరిస్థిన్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. నూతన గృహంలో ఆదివారం కుటుంబ సభ్యుల సమక్షంలో గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు దంపతులకు శు భాకాంక్షలు తెలియజేసి, నూతన గృహంలో వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గృహప్రవేశ వేడుకకు గ్రామానికి చెందిన గోగుల నరసింహారావు, బండి సైదులు, బండి తిరుపతిరావు, గోదా వెంకన్న, చింతల రామకృష్ణ, సువర్ణకంటినాగేశ్వరరావు, మరీదు భూపతిరావు, గోదా ప్రసాద్, మడిపల్లి రామకృష్ణ, గోగుల వెంకటేశ్వర్లు, మడిపల్లి పెంటయ్య, మడిపల్లి సైదులుతో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొని రవీందర్--సుజాత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన గృహంలో కుటుంబం ఆనందంగా, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కదం తొక్కిన గౌడన్నలు..

* దేవరుప్పుల మండలం చిన్నమడూర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ
* తరలివచ్చిన రాష్ట్ర నాయకత్వం.. భారీగా హాజరైన గౌడ సమాజం



హైదరాబాద్ పెన్ పవర్:

దేవరుప్పుల మండలం చిన్నమడూర్ గ్రామంలో గౌడ సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా, వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర నాయకత్వం, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు, యువత, మహిళలు, వివిధ ప్రాంతాల నుంచి గౌడ సమాజ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు."పాపన్న ఆశయాలే మనకు మార్గదర్శకం.. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలి" అని నాయకులు పిలుపునిచ్చారు చిన్నమడూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది గౌడ సమాజం ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి, యువతలో స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది సర్దార్ పాపన్న స్ఫూర్తి చిరస్థాయిగా నిలవాలి అని నాయకులు కొనియాడారు. .

# మహాన్స్ఆర్య తొట్టెల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన

పిట్లం సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్



హైదరాబాద్ పెన్ పవర్:

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం కుడిచిర గ్రామంలో కుమ్మరి బాలేశం--పెంటవ్వ దంపతుల కుమారుడు పరమేష్, శైలజ దంపతుల పుత్రుడు మహర్షి తొట్టెల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిట్లం సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ హాజరై బాలుడు మహర్షిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50 గజాల్లో ఏడంతస్తుల భవనం.. కూలదా? ప్రాణాలు తీయదా?



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని మాదాపూర్ అంజయ్యనగర్‌లో అర్ధరాత్రి చోటుచేసుకున్న భవనం కూలిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవలే నిర్మాణం పూర్తిచేసుకుని అద్దెకు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. భారీ శబ్దం వినిపించడంతో చుట్టుపక్కల ఇళ్లలో.. హాస్టళ్లలో నిద్రిస్తున్న ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా..మరో ఇద్దరు గాయపడినట్లు తెలుస్తోంది. అయితే శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని శిథిలాలను తొలగించే పనులు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించేందుకు అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఒక వ్యక్తి మృతదేహాన్ని శిథిలాల నుంచి బయటకు తీశారు.

**కేవలం 50 గజాల్లో ఏడంతస్తుల భవనం?**

ఈ ఘటనలో అందరినీ ఆందోళనకు గురిచేస్తున్న అంశం నిర్మాణ స్థలానికి సంబంధించినదే. కేవలం 50 గజాల విస్తీర్ణంలో ఏడంతస్తుల భవనం నిర్మించినట్లు సమాచారం. ఇంత చిన్న స్థలంలో ఇంత భారీ నిర్మాణానికి అనుమతులు ఎలా లభించాయి? నిర్మాణానికి సంబంధించి నిబంధనలు పాటించారా? భవన నిర్మాణానికి ముందు మట్టి పరీక్షలు, నిర్మాణ సామర్థ్యానికి సంబంధించిన సాంకేతిక పరిశీలనలు జరిగాయా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

అంతేకాకుండా.. భవనం నాలాను ఆనుకుని నిర్మించడంతో నిర్మాణానికి సంబంధించిన నిబంధనలపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు అనుమతులు ఇచ్చే సమయంలో నిర్మాణ స్థలం, భవనం ఎత్తు, సెట్‌బ్యాక్‌లు, పునాది సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించారా అనే చర్చ మొదలైంది.

**పక్క భవనంపైనా ప్రభావం**

ఏడంతస్తుల భవనం కూలిపోవడంతో భారీగా శిథిలాలు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై పడినట్లు సమాచారం. దీంతో అక్కడి సుమారు పది ఫ్లాట్లు కూడా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో అక్కడ ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమీపంలోని హాస్టల్‌లో ఉన్నవారు సైతం పెద్ద శబ్దం విని బయటకు పరుగులు తీశారు.

**అసలు కారణమేంటి?**

భవనం కూలిపోవడానికి నిర్మాణ లోపాలా? నాణ్యత లేని మెటీరియల్ వినియోగమా? పునాది సమస్యలా? లేక అనుమతులకు విరుద్ధంగా నిర్మించారా? అనే అంశాలపై అధికారుల దర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది. ఘటనకు అసలు కారణం బయటపడితేనే బాధ్యులెవరో తేలనుంది.

మరోవైపు ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా మాదాపూర్, అంజయ్యనగర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో అక్రమ, అనుమతులకు విరుద్ధమైన నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. చిన్న స్థలాల్లో భారీ భవనాల నిర్మాణానికి అనుమతులు ఇచ్చే విధానం, నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణపై కూడా సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.ప్రస్తుతం రెస్క్యూ సిబ్బంది శిథిలాలను పూర్తిగా తొలగిస్తూ.. ఇంకా ఎవరైనా చిక్కుకున్నారా అనే విషయాన్ని నిర్ధారించే పనిలో ఉన్నారు. ఈ ఘటనపై అధికారిక దర్యాప్తు పూర్తయిన తర్వాతే భవనం కూలిపోవడానికి గల పూర్తి కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఘనంగా ముత్యాలమ్మ వేడుకలు



**ఖమ్మం, పెన్ పవర్, ఆగస్టు 23:** ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్ నగర్ కాలనీలో ముత్యాలమ్మ అమ్మవారి వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో తరలివచ్చి ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో కాలనీలో ఆధ్యాత్మిక సందడి నెలకొని పండుగ వాతావరణం కనిపించింది. ఉదయం నుంచే మహిళలు బోనాల కోసం ప్రత్యేకంగా ముస్తాబై, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి అమ్మవారిని కొలిచారు. అమ్మవారి ఆశీస్సులతో కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, కాలనీ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని భక్తులు ప్రార్థించారు. వేడుకల సందర్భంగా కాలనీ పరిసరాల్లో పండుగ సందడి నెలకొంది.ముత్యాలమ్మ అమ్మవారి పండుగను ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ భక్తి, ఐక్యతను చాటుతున్నామని నిర్వాహకులు తెలిపారు. పండుగలో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కాలనీ ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. కాలనీ ప్రజలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో ముత్యాలమ్మ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. సంప్రదాయాలు, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతకు ప్రతీకగా ఈ వేడుక నిలిచింది.

ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సైదులు బాబు, కార్యదర్శి అంబాల వెంకటేశ్వర్లు, 27వ వార్డు కౌన్సిలర్ భూక్య పూల్‌చంద్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే కమిటీ సభ్యులు పి. ప్రసాద్ సార్, డి.వి. సార్, ఎన్.వి. సార్, ఎన్. రామూర్తి, టి. కృష్ణమూర్తి, పి. శ్రీలత, జి. విజయ, జి. గురవయ్య, పి. భాస్కరరావు, జి. శ్రీనివాసరావు, జె. భద్రు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో పూలుపండ్లు అయినంక, శుభలేఖలు పంచినంక పెండ్లి వద్దన్నడు.. తర్వాత ఏమైందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మికుంట పట్టణంలో నిశ్చితార్థం పూర్తయి పెళ్లి పెట్టుకున్న తర్వాత వరుడు పెళ్లికి నిరాకరిం చాడు. జమ్మికుంటకు చెందిన కావ్య అనే యువతితో.. అఖిల్ అనే యువకునికి గత ఆదివారం (ఈనెల 16న) వివాహం జరగాల్సి ఉండగా వరుడు నిరాకరించడంతో పెళ్లి రద్దయింది. లగ్న పత్రికలు కొట్టించి బంధువులందరికీ పంచిన తర్వాత తనకు వివాహం ఇష్టం లేదని వరుడు అఖిల్ చెప్పడం వధువును, ఆమె కుటుంబాన్ని తీవ్ర దిగ్భ్రాంతిలోకి నెట్టేసింది. వరుడి నిర్ణయంపై జమ్మికుంటలో పెద్దల ముందు పంచాయతీ జరిగింది.పెళ్లి రద్దు చేసుకున్నందుకు గాను వధువు కుటుంబానికి పరిహారం ఇచ్చేందుకు వరుని తరపు బంధువులు ఆఫర్ ఇచ్చారు. "మీరు ఇచ్చే డబ్బులు మాకు అవసరం లేదు క్షమాపణ చెప్పాలి" అని వధువు బంధువులు కోరారు. వందలాది మంది పంచాయతీ పెద్దల మధ్య వరుడు, అతని తల్లిదండ్రులు క్షమాపణ కోరారు. అయితే.. వధువు కాళ్లు మొక్కాలని పంచాయతీ పెద్దలు డిమాండ్ చేశారు. అందుకు వరుడు, అతని కుటుంబం ఒప్పుకోలేదు.దీంతో.. ఇరు కుటుంబాల బంధువుల మధ్య వాగ్వాదం జరిగింది. తమ ఉసురు తగిలి మట్టిగొట్టుకుని పోతారని అమ్మాయి తల్లి అబ్బాయికి, అతని కుటుంబానికి శాపనార్థాలు పెట్టింది. ఈ విషయం స్థానికంగా జమ్మికుంటలో హాట్ టాపిక్ అయింది. నిశ్చితార్థం, లగ్న పత్రికలు పంచాక పెళ్లి ఎందుకు వద్దనే విషయంలో కారణాలు తెలియాల్సి ఉంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# సీతక్క మౌనం .. దేనికి సంకేతం ?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నడూ లేనంత గడ్డు పరిస్తితులను ఎదుర్కొంటున్నాడు అన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. విపక్షాల విమర్శల సంగతి పక్కన పెడితే సొంత పార్టీలోని మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మిత తీవ్రమైన ఆరోపణలు చేసింది. పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వంలో అన్నిస్థాయిల్లో కోట్లలో అవినీతి జరుగుతుందని ఆరోపించారు. ఇక రేవంత్ రెడ్డి తాను విద్యార్థిగా ఉన్నప్పుడు మాజీ మంత్రి, ప్రస్తుత ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి మద్దతుగా గోడల మీద నినాదాలు రాశానని, అతను తన అభిమాన నాయకుడు అని తరచూ చెబుతుంటారు.ఇప్పుడు ఆ చిన్నారెడ్డి కూడా పరోక్షంగా రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు చేశారు. '2023 ఎన్నికల్లో సోనియాగాంధీ తనకు పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని, నా వద్ద డబ్బులు లేకున్నా రాష్ట్ర కాంగ్రెస్ డబ్బులు ఖర్చు పెట్టి గెలిపించుకు రావాలని ఆదేశాలు ఇచ్చిందని, కానీ తనకు వచ్చిన సీటును ప్రస్తుత వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి డబ్బులకు అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం వరకు వెళ్లింది.రేవంత్ రెడ్డి మీద ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయనకు మద్దతుగా మీడియా సమావేశం పెట్టి కొండా సురేఖ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చిన్నారెడ్డిల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 66 మంది ఎమ్మెల్యేలలో రేవంత్ బలం 17 మందేనా అన్న చర్చ రావడంతో శనివారం మరో 5 మంది ఎమ్మెల్యేలు గాంధీభవన్లో సమావేశం పెట్టి రేవంత్ కు మద్దతుగా మాట్లాడారు. కానీ ఒక్క మంత్రి కూడా బహిరంగంగా బయటకు వచ్చి గానీ, అంతర్గతంగా గానీ మాట్లాడిన దాఖలాలు లేవు.

వీరందరూ ఒక ఎత్తైతే మంత్రి ధనసరి సీతక్క దీనిపై స్పందించకపోవడం అందరినీ ఆశ్చర్య పరుస్తున్నది. సీతక్క ఆలియాస్ ధనసరి అనసూయ, సీఎం రేవంత్ రెడ్డిలది అన్నాచెల్లెల్ల అనుబంధం. 2004లో టీడీపీలో చేరిన సీతక్క కాంగ్రెస్ అభ్యర్థి పొడెం వీరయ్య చేతిలో ఓడిపోయింది. 2006లో జడ్పీటీసీగా, 2007లో టీడీపీ మద్దతుతో ఎమ్మెల్సీగా రేవంత్ రెడ్డి ఎన్నికయ్యాడు. 2009లో ములుగు నుండి సీతక్క, కొడంగల్ నుండి రేవంత్ రెడ్డిలు మహాకూటమి తరపున పోటీ చేసి ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు.అప్పటి నుండి వారి మధ్య వ్యక్తగత, బావోద్వేగ సంబంధాలు ఉన్నాయి. రేవంత్ తనను సోదరి లేదా సీతక్క అని సంబోధిస్తే, సీతక్క నా అన్న అని అంటుంది. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సీతక్కను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా ఠ శిశు సంక్షేమ శాఖల మంత్రిగా నియమించారు. ప్రతి రాఖీ పండగకు సీతక్క రేవంత్ రెడ్డికి రాఖీ కట్టడం ఆనవాయితీ, రేవంత్ భార్య గీత సీతక్కకు బహుమతులు ఇవ్వడం, సీతక్క రేవంత్ రెడ్డి సతీమణికి చీరపెట్టడం, రేవంత్ రెడ్డి మనవడు రుద్రదేవ్ కు బహుమతులు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే.వీరిద్దరి మధ్య ఇంత అనుబంధం ఉన్నా కొండా సురేఖ కూతురు ఆరోపణల సమయంలో సీతక్క ఎందుకు స్పందించడం లేదన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. కొంతకాలం నుండి రేవంత్ రెడ్డి, సీతక్కల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, మీడియా ప్రతినిదులతో ప్రైవేటు సంబాషణల్లో సీతక్క వ్యవహారశైలి మీద రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశాడన్న వార్తలు బయటకు పొక్కాయి. దాంతో పాటు సీతక్క ప్రత్యేకంగా పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో అపాయింట్ మెంట్ తీసుకుని వెళ్లి కలిసిందన్న సమాచారం ఉంది. ఈ మేరకు అధిష్టానం ఆదేశాల మేరకే స్పందించాలని సీతక్క భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మరి త్వరలోనే రాఖీ పౌర్ణమి ఉన్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి – సీతక్కల మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయి అన్న విషయంలో అందరికీ ఒక క్లారిటీ వస్తుందని భావించవచ్చు.

# 'కొండా' రివర్స్ గేర్ .. కాంగ్రెస్ ఏం చేస్తుంది ?



**హైదరాబాద్ పెన్ పవర్:** 'నన్ను, నా కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మహిళా నేతలు అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యల వెనక ఉన్న అదృశ్యశక్తులు ఎవరు ? వారిని గుర్తించి, పార్టీ క్రమశిక్షణా నియమావళి ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీ క్రమశిక్షణా సంఘం ఇచ్చిన నోటీసుకు నేను ఇప్పటికే సమాధానం ఇచ్చాను. పార్టీ నాయకత్వం, క్రమశిక్షణా నియమావళిపై నాకు సంపూర్ణ గౌరవం ఉంది.అయితే పార్టీ క్రమశిక్షణా సంఘం విచారణ జరుగుతున్న సమయంలో ఇలా జరగడం ఆందోళన కలిగిస్తున్నది. వీరిని సమన్వయం చేస్తున్నది ఎవరో గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఒక సీనియర్ బీసీ మహిళా నాయకురాలిని అయిన తన మీద ఇలా సామూహిక దాడులు జరుగుతున్నప్పుడు పార్టీ నాయకత్వం మౌనంగా ఉండడం తగదు. నన్ను బహిరంగంగా నిందిస్తూ, నా భవిష్యత్తు మీద తీర్పులు, ఇస్తుండడం క్రమశిక్షణా సంఘం స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం జరిగిందా ? అనే అంశాలు కూడా పరిగణించాలి' అని మంత్రి కొండా సురేఖ క్రమశిక్షణా సంఘానికి తాజాగా రాసిన లేఖలో పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు, పొంగులేటి, వేవ నరేందర్ రెడ్ల మీద కొండు సురేఖ కూతురు తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ఆమెకు పార్టీ క్రమశిక్షణా సంఘం షోకాజ్ నోటీసులు జారీచేయడం, దానికి ఆమె సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలోనే పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గాంధీభవన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కొండా సురేఖను వెంటనే పదవి నుండి తొలగించాలని, ఆమె వ్యవహారశైలి, వ్యాఖ్యల మూలంగా కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని విమర్శించారు. వీరితో పాటు పార్టీలో పలువురు నేతలు, మహిళా నాయకురాల్లు కొండా సురేఖ కూతురి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ మీద పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు చేస్తున్న వ్యాఖ్యల నేపథ్యంలో క్రమశిక్షణ సంఘానికి కొండా సురేఖ లేఖ రాయడం రివర్స్ గేర్ వేయడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధానంగా ఇందులో తాను బలమైన బీసీ నేతను అని, తన మీద కొందరు కావాలని తీవ్ర విమర్శలు చేయిస్తున్నారని, తన కుటుంబసభ్యులను అవమానకరరీతిలో చిత్రీకరిస్తున్నారని కొండా సురేఖ పేర్కొనడం చర్చానీయాంశంగా మారింది.మరో వైపు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియా చిట్ చాట్ లో 'కొండా సురేఖ కూతురు సుష్మిత పార్టీ లైన్ దాటి మాట్లాడిందని, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డిలు పార్టీ నియమావళికి లోబడే మాట్లాడారని' అన్నారు. గాంధీభవన్లో 20 మంది ఎమ్మెల్యేలు నిర్వహించిన మీడియా సమావేశంలో రాజగోపాల్ రెడ్డి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో తాజాగా పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని వెనకేసుకు రావడం చర్చకు దారితీస్తుంది.

ఒక వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో వైపు కొండా సురేఖ కూతురి వ్యాఖ్యలతో రాష్ట్రంలో నాలుగు రోజులుగా కలకలం రేగుతున్నది. మరోవైపు బ్రిటన్, అమెరికా పర్యటనలకు వెళ్లిన రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో లండన్ నుండే వెనక్కు వస్తున్నాడు. అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడం కూడా దుమారం రేగుతున్నది, అయినా ఇప్పటి వరకు కాంగ్రెస్ అధిష్టానం నుండి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ఇప్పటి వరకు కొండాపై అధిష్టానం సీరియస్ అన్న ఊహాగానాలు తప్పితే, అధిష్టానంలో పెద్దగా కదలిక ఉన్నట్లు కనిపించడం లేదు. కొండా సురేఖ వ్యవహారంలో కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకోనట్లయితే అయితే రేవంత్ రెడ్డికి అధిష్టానం వద్ద పట్టు సడలిందనే ప్రచారానికి మరింత బలం చేకూర్చడం ఖాయం.

# 'స్థానికం'పై పట్టుబడతారా షర్మిలమ్మా.. ?



"ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుంది. ప్రజలు ఈ పార్టీలతో(ప్రస్తుతం ఉన్నవి) విసిగిపోయారు."అని గత నెలలో సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘ పోస్టు చేశారు కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల. ఆమె ఊహించినట్టుగానే ఇప్పుడు ఎన్నికలకు రంగం రెడీ అయింది. అది కూడా స్థానిక సంస్థల ఎన్నికలే కావడం గమనార్హం. అంటే.. భారీ విస్తర్ణం, లక్షల సంఖ్యలో జనాభా వంటివి ఉండరు. మునిసిపల్ వార్డుల్లో ఉండే.. 50 నుంచి 60 వేల మంది జనాభానే ఈ ఎన్నికల్లో ఓటేస్తారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమెఏమేరకు పుంజుకుంటారు? ఏవిధంగా పార్టీని పరుగులు పెట్టి స్తారు? అనేది ఆసక్తిగా మారింది. ఎందుకంటే.. గత ఎన్నికలలో షర్మిలపై పార్టీ భారీగానే ఆశలు పెట్టుకుం ది. వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెగా ఆయన తాలూకు ఇమేజ్‌ను అందిపుచ్చుకుని పార్టీని బలోపేతం చేస్తారని.. పోయిన ఇమేజ్‌ను తీసుకువస్తారని పార్టీ భావించింది. కానీ, గత ఎన్నికల్లో ఒక్క చోట కూడా ఆశించిన మేరకు ఓట్లు రాలేదు.
అయితే.. 1 పర్సంట్ నుంచి 1.27 పర్సంట్‌కు ఓటు బ్యాంకును ముందుకు తీసుకువెళ్లడంలో షర్మిల జోరు పనిచేసింది. ఇక, ఆ తర్వాత.. కొన్నాళ్లు ప్రజల మధ్య ఉన్నారు. ఒకటి రెండు అంశాలకు సంబంధిం చి ప్రజల మధ్యకు కూడా వచ్చారు. కానీ, తనకు రాజ్యసభ సీటు విషయంలో పార్టీ ఇస్తానని చెప్పి.. ఇవ్వ కుండా ఉండడంతో అలిగిన షర్మిల ఆ తర్వాత ఏపీ ముఖం చూడలేదు. ఇది జరిగి మూడు మాసాలైంది. అయినా.. కేవలం ఎక్స్ వేదికగా మాత్రం కొంతమేరకు స్పందిస్తున్నారు.ఇక, ఇప్పుడు ఆమె కోరుకుంటున్నట్టుగా ఎన్నికలు వచ్చాయి. మొత్తం 123 మునిసిపాలిటీలకు గాను 100 చోట్ల అక్టోబరులోగా ఎన్నికలు జరగనున్నాయి. ఇవి కూడా బ్యాలెట్ విధానంలోనే జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. సో.. ఈ నేపథ్యాన్ని షర్మిల ఏమేరకు వినియోగించుకుంటారన్నది ప్రశ్న. మరోవైపు.. ఈ ఎన్నికలకు సంబంధించి ప్రధాన పార్టీలు అడుగులు వడివడిగా వేస్తున్నాయి. కానీ.. షర్మిల మాత్రం ఇంకా స్పందించలేదు. మరి పోటీ చేస్తారా? చేయరా? అసలు వ్యూహం ఏంటి? ఎలా ముందుకు వెళ్తారు? అనే విషయాలపై క్లారిటీ కోరుతూ.. తాజాగా కాంగ్రెస్ కార్యకర్తలు.. ఆమెను ఉద్దేశించి వ్యాఖ్యలు చేస్తుండడం గమనార్హం.

# పవన్ కళ్యాణ్ కేరళ ట్రిప్.. ఆయుర్వేద ట్రీట్‌మెంట్ కోసం ప్రత్యేక పర్యటన!





ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుడి భుజానికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తదుపరి వైద్య చికిత్స, ఉపశమనం కోసం ఆయన కేరళ రాష్ట్రానికి వెళ్లారు. శనివారం సాయంత్రం కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి నేరుగా త్రిస్సూర్ సమీపంలోని ఓ ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యశాలకు చేరుకున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన విషయాన్ని పవన్ కల్యాణ్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా పంచుకున్నారు. ఆ వివరాలు చూద్దాం..

**భుజం నొప్పి నివారణకు ప్రత్యేక ఆయుర్వేద థెరపీ:**

ఇటీవల జరిగిన శస్త్రచికిత్స నుంచి త్వరగా కోలుకోవడానికి, భుజం నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి పవన్ కల్యాణ్ ఈ ఆయుర్వేద ఆసుపత్రిలో ప్రత్యేక థెరపీ చికిత్స తీసుకోనున్నారు. ఆయుర్వేద వైద్య నిపుణుల సమక్షంలో కొన్ని రోజుల పాటు ఈ ఫిజియోథెరపీ మరియు ఆయుర్వేద చికిత్సలు కొనసాగనున్నాయి. ఇక ఈ శస్త్రచికిత్స అనంతర సంరక్షణ పూర్తిస్థాయిలో జరగడానికి ఈ ట్రీట్‌మెంట్ ఎంతో దోహదపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

**చికిత్స పూర్తయ్యాక మళ్లీ విధుల్లోకి:**

రాజకీయాలు, పాలనా వ్యవహారాలతో నిరంతరం బిజీగా ఉండే పవన్ కల్యాణ్, కొద్దిరోజుల పాటు కేరళలోని ఈ ఆయుర్వేద కేంద్రంలోనే ఉండి చికిత్స తీసుకోనున్నారు. ఇక వైద్యుల సలహా మేరకు ఈ ట్రీట్‌మెంట్ పూర్తయిన తర్వాత ఆయన తిరిగి అమరావతికి చేరుకుంటారు. ఆ తర్వాత యథావిధిగా తన ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, శాఖాపరమైన సమీక్షల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

**అభిమానుల ఆందోళన.. త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు:**

జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయుర్వేద చికిత్స కోసం కేరళ వెళ్లారనే వార్త తెలియగానే ఆయన అభిమానులు, జనసేన శ్రేణులు కాస్త ఆందోళనకు గురయ్యాయి. అయితే ఇది కేవలం శస్త్రచికిత్స తదుపరి సాధారణ ఆయుర్వేద థెరపీ మాత్రమేనని తెలవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యాన్ని పుంజుకుని, మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా మెసేజ్‌లు పోస్ట్ చేస్తున్నారు.
పవన్ కల్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆయన అభిమానులు, నాయకులు ఆకాంక్షిస్తున్నారు. కేరళలో అందిస్తున్న ఈ ప్రత్యేక ఆయుర్వేద చికిత్సతో ఆయన భుజం నొప్పి నుంచి పూర్తిగా ఉపశమనం పొంది, త్వరితగతిన కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని అందరూ కోరుకుంటున్నారు!

# బీజేపీ రాజుగారిని కాస్త పట్టించుకోవాలట... !



బీజేపీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గురించి అందరికీ తెలిసిందే. ఆయన ఉన్నది ఉన్నట్టు మాట్లాడేస్తారు. సొంత పార్టీ పైనా ఆయనకు అదే విధానం కొనసాగు తోంది. ఇదే ఇప్పుడు ఎప్పుడూ.. ఆయనకు ఇబ్బందిగా మారింది. కానీ, ఆయన ఈవిషయం గుర్తించారో లేదో తెలియదు కానీ.. పార్టీ మాత్రం ఆయనను గుర్తించాలని కోరుకుంటున్నారు. మరి ఇంతకీ ఏం జరిగింది? అనేది కదా.. సందేహం. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఇటీవల విశాఖపట్నానికి వచ్చారు. రెండు రోజులు ఇక్కడే ఉన్నారు. ఇది పూర్తిగా పార్టీ కార్యక్రమం. భవిష్యత్తు వ్యూహాలు.. కూటమితో ఎలా కలివిడిగా ఉండాలి. పార్టీని ఎలా ముందుకు తీసుకువెళ్లాలి.. అనే అంశాలపై ఆయన పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కట్ చేస్తే.. జాతీయ అధ్యక్షుడు వచ్చినప్పుడు సమన్వయం కోసం కమిటీని ఏర్పాటు చేశారు. దీనిలో విష్ణకుమార్ పేరు లేదు. ఇదే ఆయనకు ఆవేదన కలిగించింది. దీంతో పార్టీలో తనను పట్టించుకోవడం లేదంటూ.. పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. --పార్టీలో సీనియర్లు.. సీనియర్లు అంటారు కానీ.. వాళ్లకి వాల్యూ లేదండీ. మా మాట ఎవరు వింటారు. మా పార్టీలో మొదట నుంచి ఇలానే ఉంది.-- అని ఓ మీడియాతో వ్యాఖ్యానించారు. అయితే..
పార్టీ పరంగా ఆయనకు ఏమీ తక్కువ చేయలేదని పార్టీ కీలక నాయకులు చెబుతున్నారు. పూర్తిగా పార్టీ కార్యక్రమం అవడంతోపాటు యువ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ అధిష్టానం ఆదేశించిందని అందుకే కొందరి పేర్లను కమిటీలో చేర్చలేదని పేర్కొన్నారు.కట్ చేస్తే.. విష్ణుకుమార్ రాజు వ్యవహారం ఆది నుంచి అసంతృప్తితోనే ముందుకు సాగుతోంది. తనకు ఆశించిన మేరకు గుర్తింపురాలేదన్నది ఆయన ఆవేదన. అంతేకాదు.. సిఫారసులకు పార్టీలో ప్రాధాన్యం ఉందని కూడా గతంలోనే వ్యాఖ్యానించారు. ఇంతకీ ఆయన ఆశిస్తున్నది మంత్రిపదవన్న విషయం తెలిసిందే. కానీ, ఈ విషయంలో ఆయన కోరుకున్నట్టు జరగడం లేదు. అందుకే ఈ అసంతృప్తి అన్నది పార్టీ నేతలకు కూడా తెలిసిందే. మరి ఏది ఏమైనా సీనియర్ ఎమ్మెల్యేగా విష్ణు కుమార్‌ను పట్టించుకుంటారో.. లేక యూత్ జాబితాలో దూరం పెడతారో చూడాలి.

# వైసీపీ వెనక్కు వస్తుందా ?!



'మా దృష్టి పూర్తిగా 2019 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల మీదనే ఉంది. గత నాలుగున్నర సంవత్సరాలలో తెలంగాణలో జరిగిన పరిణామాలను పరిగణనలోకి తాము ఈ నిర్ణయం తీసుకున్నామని' వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2018 నవంబర్ 10న పార్టీ సెంట్రల్ కమిటీ ద్వారా నిర్ణయాన్ని ప్రకటించాడు. 2014 ఎన్నికల్లో తెలంగాణలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేసి ఖమ్మం జిల్లాలో ఒక ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకుంది. ఖమ్మం ఎంపీగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యేగా బానోతు మదన్ లాల్, పినపాక ఎమ్మెల్యేగా పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావు పేట ఎమ్మెల్యేగా తాటా వెంకటేశ్వర్లు గెలుపొందారు. ఆ తదనంతర పరిణామాల నేపథ్యంలో గెలిచిన ఎంపీ, ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అందుకే తాము పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల మీదనే ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. అయితే తెలంగాణలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి తెలంగాణలో పోటీ చేయబోతుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుష్మిత సీఎం రేవంత్ రెడ్డి మీద చేసిన ఆరోపణలు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత కాంగ్రెస్ ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శల వెనక వైసీపీ ఉందని, వైఎస్ భారతిని తెలంగాణ అధ్యక్షురాలిగా నియమించి 2028 ఎన్నికల్లో పోటీ చేస్తారని అంటున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. ఇక తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైటఎస్ జగన్మోహన్ రెడ్డిల మధ్య ఉన్న సంబంధాలు కూడా అందరికీ తెలిసినవే. తాజగా రేవంత్ ప్రభుత్వం మీద వస్తున్న ఆరోపణల వెనక బీఆర్ఎస్, వైసీపీ ఉన్నాయని ప్రచారం చేయడం ద్వారా తెలంగాణలో ఉన్న ఆంధ్రులు, ఎన్టీఆర్, టీడీపీ అభిమానులను రేవంత్ వైపు మరల్చేందుకు ఈ చర్చను ముందుకు తీసుకువచ్చారని అంటున్నారు.
2024 ఎన్నికల్లో ఏపీలో వైసీపీ 11 శాసనసభ స్థానాలకు పరిమితం అయింది. 58 సభ్యులు ఉన్న శాసనమండలిలో వైసీపీ సభ్యుల సంఖ్య 42. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ తదితరులు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. వీరి అనర్హత అంశం మండలి చైర్మన్ వద్ద పెండింగ్ లో ఉంది. వైసీపీ మనుగడ కొనసాగాలంటే 2029 ఎన్నికల్లో ఏపీలో ఖచ్చితంగా అధికారంలోకి రావాల్సిన ఆవశ్యత ఉంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ తెలంగాణ రాజకీయాల వైపు అడుగుపెట్టే అవకాశం ఎంత మాత్రం లేదనే చెప్పాలి. మరి ఈ ఊహాగానాలపై ఆ పార్టీ అధిష్టానం ఎలా స్పందించాలో వేచిచూడాలి.

# కోట్ల తర్వాత.. ఛాన్స్ కోసం శబరి ప్రయత్నం..!



కేంద్ర కేబినెట్‌లో మార్పులు చేర్పులకు పావులు కదుపుతున్న సమయంలో అనూహ్యంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తన రాజకీయాలను ముమ్మరం చేశారు. మంత్రివర్గంలో చోటు కోసం.. రెండు రూపాల్లో ఆమె ప్రయత్నం చేస్తున్నట్టు రాజకీయ వర్గాల్లోనూ.. టీడీపీలోనూ చర్చ సాగుతోంది. ఇవి వర్కవుట్ అయితే.. శబరి కేంద్ర మంత్రి లేదా సహాయ మంత్రి అయ్యే అవకాశం పుష్కలంగా ఉందని చెబుతున్నారు. పార్టీ పరంగా కూడా..ఇది కలిసి వస్తుందన్న అంచనాలు ఉన్నాయి.1) రెడ్డి కోటా: రెడ్డి కోటాలో .. దాదాపు 20 ఏళ్ల కిందట సీమ నుంచి ఒకరు కేంద్ర మంత్రి అయ్యారు. కోట్ల సూ ర్యప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో మంత్రిగా చక్రం తిప్పారు. ఆ తర్వాత.. ఇప్పటి వరకు సీమకు మంత్రి పదవి దక్కలేదు. ఇప్పుడు అదే రెడ్డి కోటాలో శబరి ప్రయత్నం చేస్తున్నారు. ఇది రాజకీయంగా కూడా టీడీపీకి వ్యూహాత్మక ఎత్తుగడ కానుంది. రెడ్డి వర్గాన్ని వైసీపీకి దూరం చేసే క్రమంలో శబరికి కేంద్ర మంత్రివర్గంలోపోస్టు ఇస్తే.. ఎలా ఉంటుందన్న చర్చ జరుగుతోంది.2) మహిళా కోటా: ముఖ్యంగా మహిళలకు కేంద్రం కూడా ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. 2029 సార్వత్రిక ఎన్నికల సమరం నాటికి ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. 33 శాతం మహిళలకు అవకాశం ఇచ్చే ఉద్దేశం తమకు ఉందని ప్రధాని కూడా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ముందుగానే దీనిని చేసి చూపిస్తే.. తమకు మరిన్ని మంచి మార్కులు పడనున్నాయి. అయితే.. ఎక్కడినుంచైనా మహిళలకు అవకాశం ఇవ్వొచ్చు. అది ఏపీ నుంచే ఎందుకు? అనే ప్రశ్న వస్తుంది.
ఏపీపై ఎక్కువగా బీజేపీ ఆశలు పెట్టుకున్న దరిమిలా.. ఆ అవకాశం ఏపీకే దక్కనుందని అంటున్నారు. ఈ క్రమంలోనే శబరి కూడా తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మహిళా ఎంపీగా ఫైర్ బ్రాండ్ నాయకురా లిగా హిందీ సహా ఇంగ్లీష్, తెలుగులోనూ ఆమెకు భాషాప్రావీణ్యం ఉన్న నేపథ్యంలో కేంద్రంలో మంత్రి పీటం కోసం ప్రయత్నం చేస్తున్నారు. అటు మోడీ దగ్గర, ఇటు చంద్రబాబు దగ్గర కూడా ఆమెకు మంచి మార్కులే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏ చిన్న అవకాశం ఆమెకు లభించినా.. మంత్రి అయిపోవడం ఖాయమని తెలుస్తోంది. ఇదే జరిగితే.. కోట్ల తర్వాత శబరి ఈ అవకాశం దక్కించుకున్నట్టు అవుతుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## అమెరికాలో టెక్సాస్ తెలుగు విద్యార్థి మృతి: ఆర్థిక ఒత్తిళ్లు, ఉద్యోగ అన్వేషణే కారణమా?



ఉన్నత విద్యను అభ్యసించి.. మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవాలనే కలలతో అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులకు ప్రస్తుత పరిస్థితులు తీవ్ర సవాలుగా మారుతున్నాయి. ఉద్యోగ అవకాశాల్లో తీవ్రమైన అనిశ్చితి, నిత్యం పెరుగుతున్న జీవన వ్యయం, కఠినతరమవుతున్న ఇమ్మిగ్రేషన్ నిబంధనలతో పాటు ఆర్థిక ఒత్తిళ్లు వారిని మానసికంగా కుంగదీస్తున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన తెలుగు విద్యార్థి సాయి ప్రదీప్ ముస్తి టెక్సాస్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం ప్రవాస వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

**ఉద్యోగ వేటలో మానసిక వేదన**

సాయి ప్రదీప్ ముస్తి టెక్సాస్ రాష్ట్రంలోని శాన్ ఆంటోనియోలో నివసిస్తూ తన మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేశారు. ఆయన లింక్డిన్ ప్రొఫైల్ వివరాల ప్రకారం.. 'అండర్ సన్ యూనివర్సిటీ ఆఫ్ బిజినెస్' నుండి విద్యను అభ్యసించడమే కాకుండా సప్లై చైన్ అనలిస్ట్‌గా సుమారు ఐదేళ్లపాటు సుదీర్ఘ వృత్తిపరమైన అనుభవం కూడా ఉంది. అర్హతలతో పాటు తగిన అనుభవం ఉన్నప్పటికీ చదువు పూర్తయిన తర్వాత సరైన ఉద్యోగం లభించకపోవడం ఆయనను తీవ్ర నిరాశకు గురిచేసినట్లు తెలుస్తోంది.

భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి, నిరుద్యోగం, పెరుగుతున్న ఆర్థిక భారం తదితర పరిణామాలు సాయి ప్రదీప్‌ను తీవ్ర మానసిక ఒత్తిడికి, డిప్రెషన్‌కు గురిచేసినట్లు సమాచారం. అయితే ఆయన మృతికి గల ఖచ్చితమైన కారణాలపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు నివేదిక లేదా కుటుంబ సభ్యుల ప్రకటన అనంతరం పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

**భౌతికకాయం తరలింపునకు సహాయం**

ఈ ఘోర వార్త తెలంగాణలోని ఆయన కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రస్తుతం సాయి ప్రదీప్ భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకురావడంతో పాటు అంత్యక్రియల వ్యయం కోసం నిధులు అవసరమవ్వడంతో ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు ఫండ్‌రైజర్ ద్వారా విరాళాలు సేకరిస్తున్నారు.

**విద్యార్థులకు హెచ్చరిక సంకేతం**

అమెరికాలో స్థిరపడాలని భావిస్తున్న భారతీయ విద్యార్థులకు ఈ ఘటన ఒక రకమైన హెచ్చరిక సంకేతంగా మారుతోంది. విదేశాల్లో విద్య నభ్యసించే సమయంలో ఎదురయ్యే ఆర్థిక, వీసా సమస్యలతో పాటు ఒంటరితనం విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశాల్లో ఉన్నప్పుడు సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా కౌన్సెలర్లతో మాట్లాడటం ఎంతో ముఖ్యం. ఉన్నత చదువుల కోసం వెళ్లే ముందే ఆర్థిక ప్రణాళిక, వీసా నిబంధనలు, ఉద్యోగ అవకాశాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలి. అత్యవసర సమయాల్లో విద్యార్థుల హెల్ప్‌లైన్‌లు, స్థానిక సమాజాల సహాయం పొందడం శ్రేయస్కరం. సాయి ప్రదీప్ మృతి వెనుక అసలు కారణాలు అధికారికంగా తేలాల్సి ఉన్నప్పటికీ.. అమెరికాలో స్థిరపడేందుకు ప్రయత్నిస్తున్న తెలుగు విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే ముందు ఆర్థిక ప్రణాళిక, ఉద్యోగ అవకాశాలు, వీసా నిబంధనలు, అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందే మార్గాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి చాటిచెబుతోంది.

## కాకినాడలో స్టూడెంట్స్ ఫైట్ వైరల్.. కేసు సీఎం వరకు!



కాకినాడలోని ఓ నర్సింగ్ కళాశాలలో చిన్నగా మొదలైన వివాదం రెండు విద్యార్థుల వర్గాల నడుమ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హాస్టల్‌లో ఒక సెల్‌ఫోన్ పోవడంతో మొదలైన చిన్న గొడవ, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు మరియు స్థానిక తెలుగు విద్యార్థులకు మధ్య ఘర్షణగా మారింది. ఈ ఘటనలో కొందరు విద్యార్థులకు గాయాలు కూడా కావడం, పరిస్థితి చేయిదాటిపోతుండటంతో వ్యవహారం నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి వరకు వెళ్లింది. ఆ వివరాలు చూద్దాం..

**మొబైల్ ఫోన్ చోరీతో మొదలైన వివాదం:**

కాకినాడలోని ఎస్కే నర్సింగ్ కాలేజీ హాస్టల్‌లో మణిపూర్ సహా ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ఓ విద్యార్థి మొబైల్ ఫోన్ కనిపించకుండా పోయింది. ఈ విషయమై స్థానిక విద్యార్థులతో వచ్చిన చిన్న విభేదాలు పెద్ద గొడవగా మారాయి. ఇక రెండు వర్గాల విద్యార్థులు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ ఆందోళనకు దిగారు. ఘర్షణ వాతావరణం నెలకొనడంతో సమాచారం అందుకున్న పోలీసులు మరియు కళాశాల యాజమాన్యం రంగంలోకి దిగాల్సి వచ్చింది.

**స్పందించిన సీఎం.. కలెక్టర్, ఎస్పీ రెస్పాన్స్:**

కేసు తీవ్రతను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఉన్నతాధికారులు స్వయంగా కళాశాలకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఇక భద్రతా చర్యల్లో భాగంగా ముందస్తు జాగ్రత్తగా రెండు వర్గాల విద్యార్థులను వేర్వేరు హాస్టల్ వసతులకు తరలించారు.

**సురక్షితంగా ఉన్నామని తెలిపిన ఈశాన్య విద్యార్థులు:**

అధికారులు వెంటనే స్పందించి తగిన రక్షణ కల్పించడంతో ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. తమకు సకాలంలో రక్షణ కల్పించి, వేరే ప్రాంతానికి సురక్షితంగా తరలించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు మణిపూర్ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఇక ప్రస్తుతం నర్సింగ్ కాలేజీ వద్ద వాతావరణం శాంతించిందని, పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. ఎక్కడో చిన్నగా మొదలైన ఫోన్ గొడవ కాస్తా ప్రాంతీయ వివాదంగా మారకుండా ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయం. ముఖ్యమంత్రి నుంచి వచ్చిన తక్షణ ఆదేశాలతో అధికారులు వేగంగా స్పందించి విద్యార్థులందరినీ సురక్షితంగా ఉంచగలిగారు. ఇక విద్యాసంస్థల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం..

# చెన్నైలో దారుణ హత్య.. మహిళ మృతదేహ భాగాలతో బిర్యానీ!?



చెన్నైలో వెలుగులోకి వచ్చిన ఓ హత్య కేసు పోలీసులను సైతం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఓ మహిళను హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా నరికి, ఆధారాలను మాయం చేసేందుకు అందులోని కొన్ని భాగాలను బిర్యానీ పాత్రలో ఉడికించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మిగిలిన మృతదేహ భాగాలను ఓ సూట్‌కేస్‌లో పెట్టి రైలులో తరలించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి ఓ దంపతులపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**ఆగ్రాలో బయటపడిన కేసు**

తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలులోని ఎరుపు రంగు సూట్‌కేస్‌లో మానవ మృతదేహ భాగాలను గుర్తించడంతో ఈ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆగ్రా రైల్వే స్టేషన్‌లో సూట్‌కేస్‌ను గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సూట్‌కేస్ చెన్నై నుంచి రైలులో పంపినట్లు ఆధారాలు లభించడంతో కేసు చెన్నైకి చేరింది. దీంతో చెన్నై పోలీసులు రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను విస్తృతంగా పరిశీలించారు. సుమారు 350కుపైగా కెమెరాల ఫుటేజీలను తనిఖీ చేసినట్లు సమాచారం. అందులో ఓ వ్యక్తి ఓ మహిళ కలిసి సూట్‌కేస్‌ను రైల్వే స్టేషన్‌కు తీసుకొచ్చి రైలులో ఉంచినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం వారి కదలికలను అనుసరించిన పోలీసులు గుడువాంచేరి ప్రాంతానికి చేరుకున్నారు.

ఇంట్లో రక్తపు మరకలు.. వంటగదిలో బిర్యానీ పాత్ర

అనుమానితుల నివాసంగా భావిస్తున్న ఇంటికి పోలీసులు వెళ్లినప్పుడు అక్కడ రక్తపు మరకలు కనిపించినట్లు సమాచారం. వంటగదిలో పెద్ద బిర్యానీ పాత్ర కూడా గుర్తించినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని గుర్తుపట్టకుండా చేయడంతో పాటు హత్యకు సంబంధించిన ఆధారాలను నాశనం చేసేందుకు కొన్ని శరీర భాగాలను ఆ పాత్రలో ఉడికించి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

ఈ కేసులో మృతురాలిని ఒడిశాకు చెందిన హయాత్ నిషాగా గుర్తించినట్లు సమాచారం. ఆమె భర్త నుంచి విడిపోయిన తర్వాత చెన్నైలో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమెకు 19 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. అతడు తాంబరంలో ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు వెల్లడించినట్లు సమాచారం.

**దంపతులపై అనుమానం**

హయాత్ నిషాతో కలిసి నివసిస్తున్న ఓ దంపతులే ఈ హత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే హత్యకు అసలు కారణం ఏమిటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. వ్యక్తిగత విభేదాలు, ఆర్థిక వ్యవహారాలు లేదా ఇతర కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రస్తుతం అనుమానిత దంపతులు పరారీలో ఉన్నట్లు సమాచారం. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అదే సమయంలో మృతదేహానికి సంబంధించిన మిగిలిన భాగాలను కూడా పోలీసులు వెతుకుతున్నారు. ముఖ్యంగా బాధితురాలి తలను గుర్తించడం దర్యాప్తులో కీలకంగా మారింది.సీసీటీవీ ఫుటేజీ, రక్తపు మరకలు, ఇంట్లో లభించిన వస్తువులు, రైలులో లభించిన సూట్‌కేస్ వంటి ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్న తర్వాతే హత్య వెనుక ఉన్న అసలు కారణం, ఘటన ఎలా జరిగింది, మృతదేహాన్ని ఎందుకు ముక్కలు చేశారనే విషయాలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


# 'పోలవరం'లో 'పర్సనల్' ఇష్యూస్.. !



కీలకమైన పోలవరం ఎస్టీ నియోజకవర్గంలో 2009 నుంచి ఇప్పటి వరకు నాలుగు సార్లు ఎన్నికలు జరగ్గా.. ఒక్కసారి కూడా ఒకే పార్టీకి, ఒకే ఎమ్మెల్యేకు ఇక్కడి ప్రజలు పట్టం కట్టలేక పోయారు. గత నాలుగు సార్లు జరిగిన ఎన్నికల్లో ప్రతిసారీ పార్టీలను, నాయకులను కూడా మార్చేస్తున్నారు. దీంతో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలు మారుతున్న నియోజకవర్గంగా రెండు దశాబ్దాలుగా పేరు తెచ్చుకున్న నియోజకవర్గం పోలవరం. దీనికి కారణం.. పర్సనల్ వ్యవహారాలే!.

అయితే.. ఇదేదో ఎమ్మెల్యేలకు సంబంధించిన వ్యవహారం కాదు. ఇక్కడి ప్రజల పర్సనల్ వ్యవహారం. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి భూములు ఇచ్చిన నిర్వాసితులు.. తమకు న్యాయం చేయాలంటూ.. 2009 నుంచి ప్రభుత్వాలను కోరుతున్నారు. ఎమ్మెల్యేలపైనా ఈ ప్రభావం పడుతోంది. ఇదే ఎన్నికల సమయంలో ప్రభావం కూడా చూపుతోంది. తమ సాధకబాధలు విని.. పరిష్కరించే ఎమ్మెల్యేల కోసం.. స్థానిక ప్రజలు చూస్తున్నారు.వైసీపీ హయాంలో ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో 2019లో ఆ పార్టీకి ఇక్కడి గిరిజనులు మొగ్గు చూపారు. తర్వాత.. కథకంచికి అన్నట్టుగానే తమ సమస్యలు అలానే ఉన్నాయి. ఇక, 2024లో మార్పు సహా.. అదేసమయంలో పోలవరం సమస్యలపై స్పందిస్తామని ఇచ్చిన హామీ కూటమికి విజయం తీసుకువచ్చింది. ఇక, గత రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కొంత మేరకు మేలు అయితే జరిగింది. వైసీపీ హయాం కంటే కూడా ఇప్పుడు పోలవరం నిర్వాసితులను ఆదుకున్నారు.అయినా ఇంకా ఆదుకోవలసిన వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. మరో 20 వేల కోట్ల రూపాయల వరకు పోలవరం నిర్వాసితులకు ఇవ్వాల్సి ఉంది. అలానే వారికి పునరావాసం కూడా కల్పించాలి. మరీ ముఖ్యంగా పోలవరం నీటి ద్వారా వస్తున్న వరదను నియంత్రించాలి. ఇవన్నీ.. ఇక్కడి ప్రజలకు పర్స నల్ ప్రాబ్లంగా మారాయి. వీటిని పరిష్కరిస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే జనసేన నాయకుడు చిర్రి బాలరాజుకు ఖచ్చితంగా మరోసారి విజయం దక్కే అవకాశం ఉంటుందని అంటున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి. పర్సనల్ ఇష్యూలతో రాజకీయాలు మారుతున్న నియోజకవర్గంగా అయితే పోలవరం నిలవడం గమనార్హం.

# చిన్న క్లూతో చిక్కేసిన సాధిక్...లేట్ అయితే చెక్కేసేవాడే !



కాకినాడ పంచాయతీ రాజ్ ఏఇ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడు సాధిక్ ఖాన్ ని ఎట్టకేలకు కాకినాడ పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. నూకరాజు కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడానికి సాధిక్ ఖాన్ కారకుడు అన్నది పోలీసుల దర్యాప్తులో వెల్లడి అయింది. దాంతో ఈ నిందితుడు తప్పించుకునే ప్రయత్నం చూస్తే వేరే లెవెల్ అని చెప్పాల్సిందే. ఎక్కడా ఫోన్ చేయకుండా డిజిటల్ ఆర్థిక లావాదేవీలు చేయకుండా అయిదు రోజుల పాటు గడిపాడు. ఈ విషయంలో చాలా తెలివిగా వ్యవహరించాడు. వామ్మో వీడు సామాన్యుడు కాడు అన్నట్లుగా నిందితుడు స్టోరీ ఉంది. అయిదు రోజులలో ఏకంగా నాలుగు రాష్ట్రాలను దాటేసిన ఈ నిందితుడు జస్ట్ కొన్ని గంటలు పోలీసులు ఆలస్యం చేస్తే కచ్చితంగా విదేశాలకు పారిపోయేవాడు. కేరళ నుంచి సముద్ర మార్గం గుండా విదేశాలకు చెక్కేసేందుకు పకడ్బంధీగా స్కెచ్ గీసిన సాధిక్ ఖాన్ ని ఎంతో చాకచక్యంగా కాకినాడ జిల్లాకు చెందిన పోలీసులు ఉత్తర ప్రదేశ్ లోని మీరట్ లో అదుపులోకి తీసుకున్నారు. సినిమా ఫక్కీలో సాగిన సాధిక్ ఖాన్ పరారీ ఉదంతాన్ని పోలీసులు ఎట్టకేలకు చేదించారు. అతన్ని కాకినాడకు తీసుకుని వస్తున్నారు. సోమవారం కోర్టులో హాజరు పరచేందుకు రంగం సిద్ధం చేశారు.

**ప్రధాన నిందితుడిగా :**

ఇదిలా ఉంటే కాకినాడకు చెందిన పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం గోదావరి నదిలో దూకి సామూహికంగా ఆత్మహత్యలకు పాల్పడిన కేసుకు సంబంధించి రైఫిల్ షూటింగ్ కోచ్ షేక్ సాధిక్ ఖాన్ ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. సాధిక్ వేధింపులు బ్లాక్‌మెయిల్ తట్టుకోలేకే తాము ప్రాణాలు తీసుకుంటున్నట్లు నూకరాజు ఆయన కూతురు సౌజన్య రాసిన లేఖలు పోలీసుల దర్యాప్తులో వెంటనే వెలుగులోకి వచ్చాయి. అయితే ఈ నెల 16న నూకరాజు కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఆ విషయం తెలిసిన వెంటనే సాధిక్ ఖాన్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. నూకరాజు కుటుంబం ఆత్మహత్య చేసుకున్న అర్ధరాత్రి సాధిక్ మాట్లాడిన ఒక ఫోన్ కాల్ అతన్ని పట్టించింది. ఇక అదే రోజు అర్ధరాత్రి సామర్లకోట జంక్షన్ లో కోణార్క్ ట్రైన్ ఎక్కిన సాధిక్ ఖాన్ అక్కడ ఒక వ్యక్తి దగ్గర ఫోన్ తీసుకుని కాకినాడలోని ఒక న్యాయవాదికి తన సోదరికి ఫోన్ చేసినట్లుగా పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. దీంతో ఈ నంబర్ ని ట్రాక్ చేసి మాట్లాడిన కాకినాడ పోలీసులకు అక్కడే సరిగ్గా క్లూ మొత్తం దొరికింది.

**ఎక్కడెక్కడికి వెళ్ళాడన్నది :**

ఇక సాధిక్ ఖాన్ కర్ణాటకలోని వాడి రైల్వే స్టేషన్ లో సాధిక్ ఖాన్ దిగి ఉండవచ్చని కూడా పోలీసులు ఆలోచించి ఆ దిశగా దర్యాప్తుని ముమ్మరం చేశారు. వాడి స్టేషన్ లో సీసీ కెమెరా ఫుటేజీలని కూడా వారు పరిశీలించారు. కర్ణాటకలోని వాడి రైల్వే స్టేషన్‌లో సాధిక్ ఖాన్ కదలికలపై పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తును వేగవంతం చేశారు. అక్కడ ఒక స్థానికుడితో సాధిక్ ఖాన్ మాట్లాడినట్లుగా గుర్తించారు. దాంతో పోలీసులు అతన్ని ఆరా తీయగా షోలాపూర్ వెళ్లే బస్సుల కోసం ఆరా తీసినట్లుగా చెప్పాడు. ఇక షోలాపూర్ వెళ్లిన పోలీసులు సాధిక్ ఖాన్ పాత ఫోన్ నంబర్ల మీద పూర్తి నిఘా ఉంచారు. అక్కడ ఒక ఫ్రెండ్ వివరాలను సేకరించి అతన్ని ప్రశ్నించడంతో సాధిక్ ఖాన్ పూర్తి కదలికపైన ఒక క్లారిటీ వచ్చింది. ఒక లాడ్జిలో ఉండేందుకు తాను సహాయం చేశాను అని సదరు ఫ్రెండ్ చెప్పడంతో పోలీసులకు మరింత క్లూ దొరికింది. ఇక ఢిల్లీ మీరట్ పోలీసుల సాయంతో అక్కడ గాలింపు చర్యలను పోలీసులు వేగవంతం చేశారు. దాంతో సాధిక్ ఖాన్ కి ఆశ్రయం కల్పించిన వ్యక్తి పోలీసులకు చిక్కాడు. ఇక పోలీస్ పద్ధతిలో అతన్ని ప్రశ్నించేసరికి సాధిక్ ఖాన్ వివరాలు మొత్తం చెప్పేశాడు. వెంటనే సాధిక్ ఖాన్ ని పట్టుకుని మీరట్ కోర్టులో పోలీసులు హాజరు పరచారు. అనంతరం ట్రాన్సిట్ వారెంట్ మీద కాకినాడకు తరలించినట్లుగా తెలుస్తోంది. ఇక సాధిక్ ఖాన్ ని సోమవారం కాకినాడ కోర్టులో హాజరు పరచేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

**ఉల్లిక్కి పరచిన ఉదంతం :**

ఇదిలా ఉంటే ఏఇ నూకరాజు కుటుంబం సామూహిక అత్మహత్య రాష్ట్రం మొత్తాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆగస్టు 16న రాజమండ్రి గోదావరి వంతెనపై నూకరాజు కుటుంబం నదిలో దూకింది.ఈ ఘటనలో నూకరాజు, ఆయన భార్య మీనా కూతురు సౌజన్య మృతి చెందగా 10 ఏళ్ల మనవడు ప్రాణాలతో బయటపడ్డాడు. సాధిక్ ఖాన్ తనను వేధించాడని మతం మారాలని బలవంతం చేశాడని సౌజన్య లేఖలో ఆరోపించింది. సౌజన్య భర్త జగదీశ్వరరెడ్డి మృతి వెనుక కూడా సాధిక్ ప్రమేయం ఉందని కుటుంబ సభ్యులు ఆరోపించారు ఈ కేసుకు సంబంధించి పోలీసులు సాధిక్ ఖాన్ ప్రధాన నిందితుడు అని పోలీసులు గుర్తించడమే కాదు పక్కా సమాచారంతో పకడ్బందీ యాక్షన్ తో త్వరగానే పట్టుకోవడం విశేషం.

# పదే పది నిమిషాల్లో తయారీ: మసాలా బ్రెడ్ టోస్ట్.. పైగా ఆరోగ్యం కూడా..!





సిటీలో దాదాపు అందరూ వర్కింగ్? ఉమెన్స్?.. పొద్దున్నే వారి హడావిడి అంతా ఇంతా కాదు..పిల్లలను రడీ చేయాలి.. వారికి బ్రేక్? ఫాస్ట్?.. లంచ్?.. భర్తకు లంచ్? బాక్స్? తాను కూడా అంతో ఇంతో తిని పనికి వెళ్లాలి. కొన్ని రోజులు బ్రేక్? ఫాస్ట్? తినడం కూడా మానేస్తారు.. అలాంటి వారికి పదే పది నిమిషాల్లో టేస్టీగా ఉండే ఆరోగ్యకరమైన మసాలా బ్రెడ్? టోస్ట్? ను ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుదాం. . !

ఒక్క బ్రేక్? ఫాస్ట్?గా గానే కాదు ... లంచ్? .. డిన్నర్? గా కూడా తినొచ్చు. దీన్ని తయారు చేయడానికి పెద్దగా ఏ పదార్దాలు అవసరం లేదు. ఇంట్లో ఉండే రెగ్యులర్? గా వాడేవాగితోనే 10 నిమిషాల్లో తయారు చేసుకోవచ్చు. బ్యాచిలర్స్? అయితే ఇక చెప్పనక్కరలేదు. . వంట రాని వాళ్లు కూడా దీన్ని ఇట్టే చేసుకోవచ్చు.

### మసాలా బ్రెడ్ టోస్ట్ తయారీకి కావాల్సిన పదార్థాలు

బ్రెడ్ స్లైసెస్ – తగినన్ని
శనగపిండి – 3 టేబుల్ స్పూన్లు
పెరుగు – 1 టేబుల్ స్పూన్స్?
ఉల్లిపాయ – 1 పెద్దది
టమాటో – 1
జీలకర్ర పొడి – అర టీస్పూన్
గరం మసాలా – 1 టీస్పూన్
కారం – అర టీస్పూన్
ఉప్పు – అర టీస్పూన్
కొత్తిమీర – కొద్దిగా
నూనె – అర టీస్పూన్
ఆవాలు – కొద్దిగా
కరివేపాకు – రెండు రెమ్మలు
నీళ్లు – పిండి కలుపుకోవడానికి తగినన్ని

### మసాలా బ్రెడ్ టోస్ట్ తయారీ విధానం

టమాటాలను.. ఉల్లిపాయను సన్నగా ముక్కలు తరగాలి. తరువాత వెడల్పాటి గిన్నెలో వీటిని వేసి అందులో జీలకర్ర, ఉప్పు, గరం మసాలా , కారం, శనగపిండి, పెరుగు వేసి కొద్ది కొద్దిగా నీళు పోసుకుంటూ బాగా కలపాలి. బజ్జీల పిండిలా ఉండే విధంగా ఈ మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. ఇప్పుడు కొత్తిమీరను వేసి మరోసారి బాగా కలపాలి. ఇప్పుడు బ్రెడ్ స్లైస్ ను తీసుకొని పైన తెలిసిన మిశ్రమంలో ముంచాలి.. ఈ స్లైస్ కు ఇరు పక్కలా ఉల్లిపాయ ముక్కలు.. టమాటాముక్కలు అంటుకొనిఉండేలా చూసుకోవాలి. అయితే బ్రెడ్ ను పిండిలో ఎక్కువ సేపు ఉంచకూడదు. అలా ఉంచితే విరిగిపోతుంది

ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి... కళాయిలో సరిపడ నూనెపోసి కాగనివ్వాలి. నూనె వేడెక్కిన తరువాత కొద్దిగా ఆవాలు.. కరివేపాకు వేయాలి. ఇప్పుడు స్టవ్ పై మరో పక్క పెనం పెట్టి.. పిండిలో ముంచిన బ్రెడ్‌స్లైస్ ను పెనంపై వేయించాలి. వేయించేటప్పుడు ఆవాలు.. కరివేపాకు ఉన్న నూనెను స్లైస్‌పై చల్లాలి. సన్నని మంటపై బ్రౌన్ కలర్‌కు వచ్చే వరకు కాల్చాలి.

ఇప్పుడు రెండో వైపునకు తిప్పి దోరగా కాల్చాలి. అంతే వీటిని ఇంట్లో ఉండే ఏ చట్నీతో తిన్నా సూపర్? గా ఉంటుంది. పైగా ఇందులో ఉపయోగించే పదార్థాలన్ని ఎంతో ఆరోగ్యమైనవి.. కూడా.. మరి ఇంకెందుకు ఆలస్యం పదే పది నిమిషాల్లో కమ్మని మసాలా బ్రెడ్ టోస్ట్ ను ఓ సారి ట్రై చేద్దామా మరి..!

# బెడ్ రూం వాస్తు ఇలా ఉండాలి.. అప్పుడే హాయిగా .. ప్రశాంతంగా నిద్రపోతారు..!





చాలామంది శారీరకంగా చాలా కష్టపడినా కాని అస్సలు నిద్ర పట్టదు. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. అలాంటి వారు బెడ్? రూంలో వాస్తున్న ప్రకారం చిన్న చిన్న మార్పులు చేస్తే హాయిగా .. ప్రశాంతంగా నిద్రపోతారని పండితులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. .!

వాస్తు సిద్ధాంతం మన లైఫ్? స్టైల్లో కీలక పాత్ర పోషిస్తుంది. ఇంట్లో సానుకూల శక్తి ఉంటే ఎంతో ప్రశాంతంగా ఉంటాం. నెగిటివ్? ఎనర్జీ ఉందా.. ఎంత సంపాదించినా... ఎంత ఉన్నత స్థితిలో ఉన్న ఏదో ఒక సమస్య వెంటాడుతూనే ఉంటుంది.

దీంతో నిద్ర పట్టక.. మానసిక ప్రశాంతత లేక ఆ కుటుంబ సభ్యులు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ముఖ్యంగా బెడ్‌రూమ్‌లో మంచాన్ని ఏర్పాటు చేసేటప్పుడు కొన్ని వాస్తు నియమాలను పాటించాలి. అలా పాటించిన వారు ఎన్ని ఇబ్బందులున్నా.. ఎంతటి కష్టం ఉన్నా హాయిగా ప్రశాంతంగా నిద్రపోతారు.

వాస్తు పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. తలుపుకు ఎదురుగా మంచం అస్సలు ఉండకూడదు. అలాంటి మంచంపై నిద్రపోవడం వలన నెగిటివ్? ఎనర్జీ ఇంట్లోకి ప్రవేశిస్తుంది. ఇంట్లో ఉన్న సానుకూల శక్తి వెంటనే బయటకు వెళ్లి పోవడం వలన ఇబ్బందులు.. కష్టాలు ప్రారంభమవుతాయి.

అంతేకాదు ఇలా తలుపునకు ఎదురుగా పడుకోవడం అశుభంగా పరిగణించేవారు. పూర్వకాలంలో మరణించిన వ్యక్తులను తలుపునకు ఎదురుగా ఉంచేవారని వాస్తు పండితులు చెబుతున్నారు. ఇప్పటికి కూడా కట్టెలపై మృతదేహాన్ని ఉంచే టప్పుడు ఇంటి గుమ్మం ఎదురుగా ఉంచే ఆచారం ఉంది.

వాస్తు ప్రకారం నిద్రించే దిశ కూడా చాలా ముఖ్యమైనది. నిద్రపోయేటప్పుడు సరైన దిశలోనే నిద్రపోవాలి. లేకపోతే చాలా సమస్యలు కొని తెచ్చుకున్నట్లు అవుతుంది. తలను తప్పు దిశలో పెట్టి నిద్రపోవడం వలన మానసిక ఆందోళన, నిద్రలో ఆటంకాలు, ప్రతికూల భావాలు కలుగుతాయి. కాబట్టి బెడ్‌రూమ్‌లో నిద్రపోయేటప్పుడు మంచాన్ని సరైన దిశలో ఉంచాలి. తలను కూడా సరైన దిశలో ఉంచాలి.

తూర్పు దిశ : తల తూర్పు వైపు పెడితే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. విద్యార్థులకు ఇది చాలా మంచిది.

ఉత్తర దిశ: తల ఎప్పుడూ ఉత్తరం వైపు పెట్టకూడదు. ఇది ఆరోగ్య సమస్యలకు, మానసిక ఆందోళనకు మరియు నిద్రలేమికి దారితీస్తుంది

దక్షిణ దిశ : తల దక్షిణం వైపు, కాళ్లు ఉత్తరం వైపు ఉండాలి. ఇది ఆరోగ్యానికి, ఐశ్వర్యానికి ..ప్రశాంతమైన నిద్రకు చాలా మంచిది.

పడమర దిశ : తల పడమర వైపు పెట్టి నిద్రించడం వ్యాపారవేత్తలకు, కెరీర్?లో ముందుకు వెళ్లాలనుకునే వారికి అనుకూలంగా ఉంటుంది.

### సాయంత్రం వేళ నిద్రపోకూడదు

చాలామంది సాయంత్రం వేళల్లో నిద్రపోతారు. సంధ్యా సమయంలో శ్రీ మహాలక్ష్మి దేవి సంచరిస్తుంది. ఆ సమయంలో నిద్రపోయే వారి ఇంటి వద్దకు రాగానే నిద్రా వస్థలో ఉన్న వారిని చూసి ఆగ్రహించి అక్కడ నుంచి వెళ్లిపోతుంది. అందువలన సాయంత్రం సంధ్యా సమయంలో నిద్రపోవడం ఏ మాత్రం మంచిది కాదు. అలా చేయడం వలన ఇంట్లో ధనం, ఆహారానికి కొరత ఏర్పడుతుంది.ఆ పొరపాటు ఎప్పుడూ చేయవద్దని వాస్తు పండితులు సూచిస్తున్నారు. సమయానికి నిద్రపోవాలి, ఉదయాన్నే మేల్కొనాలి. అదే మంచి అలవాటు. దాని వలన ఆరోగ్యం కూడా బాగుంటుంది.

### సానుకూల వాతావరణాన్ని ఎలా ఏర్పాటు చేసుకోవాలి

బెడ్‌రూమ్ చిందర వందరగా ఉండకూడదు. బట్టలను క్రమ పద్దతిలో నీట్?గా సర్దుకోవాలి. డ్రస్సింగ్? టేబుల్? ను శుభ్రంగా ఉంచాలి. మంచం చుట్టూ తగినంత ఖాళీ ఉండేటట్టు చూసుకోవాలి. గదిలో సులువుగా కదలడానికి వీలుగా ఉండేటట్టు బెడ్‌రూమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. బెడ్? రూం ఇలా ఉంటే ప్రశాంతంగా.. హాయిగా.. మంచి నిద్ర కలుగుతుందని వాస్తు పండితులు చెబుతున్నారు.

# జీవిత సత్యం.. నిజమైన వ్యక్తిత్వం అంటే ఏమిటి.. ప్రతి మనిషి తప్పక గుర్తుంచుకోవాల్సినవి ఇవే..!



ఒకప్పుడు చాలా దీన స్థితిలో ఉన్నవారు.. ఈ రోజు ఎంతో ఎత్తులో ఉంటారు.. గొప్ప గొప్ప పదవుల్లో ఉంటారు. గతంలో అనుభవించిన కష్టాలు.. పడిన బాధలను అస్సలు గుర్తుంచుకోరు.. గతంలో సాయం చేసిన వారిని పట్టించుకోరు.. ఇబ్బంది పెట్టిన వారిని మాత్రం కష్టపెట్టేందుకు సమయం కోసం వేచి చూస్తూ ఉంటారు. కాని ప్రతి మనిషి జీవితంలో ఎదిగిన తరువాత కూడా కచ్చితంగా కొన్ని విషయాలను గుర్తించుకోవాలి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. . .!

ప్రతి మనిషి జీవితంలో పైకి ఎదగాలని ప్రయత్నిస్తుంటాడు. కింద పడుతున్నా కొద్దీ పైకి లేస్తాడు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ జీవితంలో ఏదో ఒక అండతో పైకి ఎదుగుతాడు. అది ఒకరి మాట సాయం కావచ్చు.. వారే దగ్గరుండి మిమ్మలను అంత ఎత్తుకు ఎదిగేలా చివరి వరకు వెంట ఉండవచ్చు.. లేదా మరికొంతమంది జనాలను తొక్కుతూ.. అన్యాయంగా ఒకరికి దక్కాల్సిన ఉన్నత స్థితిని మరొకరికి దక్కుతుంది. ఎలా వచ్చినా పదవి.. ఉన్నత స్థితి ఉంటే చాలా గత జీవితాన్ని మర్చిపోతారు చాలామంది. గతంలో పడిన కష్టాలు.. అనుభవించిన పరాభవాలు.. వీటన్నింటిని వదిలేయాలి. కాని వాటిని పదే పదే గుర్తు చేసుకుంటూ.. ఆ అక్కసును ఇతరులపై తీర్చుకుంటారు. కాని అది కాదు జీవితం.. గతంలో వారు పడిన కష్టాలు ఇతరులు పడకుండా.. తనకు చేతనైన సాయం చేయాలి. ప్రస్తుతం సమాజంలో జనాలు గత విషయాలను ఏమీ గుర్తుంచుకోవడం లేదు. మనిషి పడిపోయినప్పుడు పైకి లేపిన చేతిని మర్చిపోతున్నాడు. కానీ తాను పైకి వచ్చిన తర్వాత తనను కిందికి లాగేవాళ్లను మాత్రం గుర్తుపెట్టుకుంటాడు..ఇదే మనిషి నైజంగా మారిపోయింది. తాను ఎలా పైకి లేచాడు.. దానికి సాయం చేసిన వారిని మాత్రం అస్సలు గుర్తుపెట్టుకోవడం లేదు. అంతేకాదు వారు సాయంకోసం వస్తే అస్సలు గుర్తించడం లేదు. గుడ్డివాడికి చూపు వచ్చిన వెంటనే మొదటగా అతని చేతిలోని కర్రను వదులుతాడు. అప్పటి వరకు దారి చూపిన కర్రపై ఏ మాత్రం విశ్వాశం చూపించడు. కాని అతను అప్పటి వరకు ఉన్న చీకటిని వదిలి వెలుగును చూస్తున్నాడు. ఎందుకంటే చూపు లేనప్పుడు చేతి కర్ర అవసరం ఉన్నప్పుడు దేవుడిలా కనిపిస్తుంది..అవసరం తీరిన తర్వాత అదే ఆధారం భారంగా కనిపిస్తుంది!నడవలేనప్పుడు భుజం ఇచ్చినవాడు గొప్పవాడు.. నడక వచ్చిన తర్వాత అదే భుజం అడ్డుగా కనిపిస్తుంది. ఆకలితో ఉన్నప్పుడు పెట్టిన ఒక్క ముద్ద అన్నం అమృతంలా ఉంటుంది.. కడుపు నిండిన తర్వాత అదే ముద్దలోనొ లోపాలు వెతకడం మానవ నైజంగా మారిపోయింది. అలాగే కన్నీళ్లు వచ్చినప్పుడు తుడిచిన చేయి దేవుడిలా అనిపిస్తుంది...కళ్ళలో ఆనందం వచ్చిన తర్వాత ఆ చేతి జ్ఞాపకమే మరిచిపోతాం.

### ప్రతి మనిషి గుర్తు పెట్టుకోవాల్సినవి

విజయం సాధించామంటే అది ఒక్కరి కష్టం కాదు. దాని వెనుక ఎంతో మంది కష్టం ఉంది. ఎన్నో త్యాగాలు కూడా ఉంటాయి. ఆటలో గెలిచినా.. అత్యున్నత స్థాయికి చేరినా .. ఎంతటి గొప్ప విజయాన్ని సాధించినా .. నీ గెలుపు నీ ఒక్కరి కథ కాదు..నిన్ను నమ్మి.. నీకు సాయం చేసి.. నీకు చేదోడు వాదోడుగా నిలిచి ఎంతో మంది కృషి ఉంటుంది. ఈరోజు నువ్వు కూర్చున్న కుర్చీ నీది కావచ్చు...కానీ ఆ కుర్చీ వరకు నిన్ను తీసుకొచ్చిన మెట్లను మర్చిపోవద్దని పండితులు చెబుతున్నారు.ఈరోజు నీ పేరు ముందు పెద్ద పదవి ఉండొచ్చు...కానీ ఆ పేరు నిలబడటానికి మొదట అక్షరం నేర్పిన మనిషిని మర్చిపోవద్దు. ఎత్తుకు ఎదిగిన చెట్టు తన వేర్లను మర్చిపోతే...మొదటి గాలి వచ్చినప్పుడు నేలకూలుతుంది అనే విషయాన్ని గుర్తించి మసలుకోవాలి. అందుకే.. నిన్ను అవమానించినవారిని మర్చిపో..కానీ నిన్ను ఆదుకున్నవారిని మాత్రం ఎప్పటికీ మర్చిపోవద్దని చెబుతున్నారు. విజయాన్ని చూసి చప్పట్లు కొట్టేవాళ్లు వందమంది ఉంటారు..కానీ ఓటమిలో కన్నీళ్లు తుడిచిన ఒక్క మనిషి విలువను వెయ్యి విజయాలు ఇచ్చినా కొనలేరని గ్రహించాలి. కాలం మారుతుంది...పరిస్థితులు మారుతాయి...మనుషులు మారుతారు...కానీ కృతజ్ఞత మాత్రం మారకూడదు.. ఎందుకంటే.. ఎంత ఎత్తుకు ఎదిగినా తల వంచగలిగినవాడే నిజమైన గొప్పవాడు.ఎంత సంపాదించినా పంచగలిగినవాడే నిజమైన ధనవంతుడు.ఎంత దూరం వెళ్లినా తన మొదటి అడుగును గుర్తుపెట్టుకున్నవాడే నిజమైన మనిషి!

ఒకరోజు నీకు అన్నీ ఉండొచ్చు..డబ్బు ఉండొచ్చు.. పేరు ఉండొచ్చు.. అధికారం ఉండొచ్చు.. గౌరవం ఉండొచ్చు.. కానీ ఆ రోజు నీ పక్కన నీ కష్టకాలంలో నిలిచిన మనిషి లేకపోతే..నీ విజయం పూర్తి కాదని తెలుసుకోవాలి. అందుకే పెద్దలు చెప్పినట్టు నిన్ను నడిపించిన చేతిని వదలకు..నిన్ను నిలబెట్టిన భుజాన్ని మర్చిపోకు..నీ కోసం కన్నీరు పెట్టిన కళ్ళను మరచిపోకు..నీ మీద నమ్మకం పెట్టుకున్న హృదయాన్ని దూరం చేయకు!

ఎందుకంటే..ఈరోజు నీకు వెలుగు వచ్చింది కాబట్టి నిన్న నీతో ఉన్న చీకటిని తక్కువగా చూడకు. చీకట్లో నీకు దారి చూపిన చేతికర్రను వెలుగులో పారేయకు. జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు.ఈరోజు నువ్వు ఇంకొకరికి ఆధారం కావచ్చు..రేపు అదే ఆధారం నీకు అవసరం కావచ్చు!

జీవితంలో ఎదుగు.. కానీ, ఎదుటి వారిని తొక్కి కాదు. గెలువు.. కానీ నిన్ను నడిపించినవారిని మరిచి కాదు. ఎత్తుకు వెళ్లు.. కానీ నీ వేర్లను వదిలి కాదు.నీ విజయం ఎంత పెద్దదైనా..నీ కృతజ్ఞత అంతకంటే పెద్దదిగా ఉండాలి..అదే నిజమైన విజయం..అదే నిజమైన వ్యక్తిత్వం.. అదే మనిషి మంచితనం..!

# చిన్న పాత్రలతో మొదలై.. నటుడిగా, డైరెక్టర్‌గా భారీ క్రేజ్.. అల్తాఫ్ సలీమ్ అద్భుత జర్నీ!



సినిమాలో కొన్ని పాత్రలు నిడివితో కాదు.. తెరపై కనిపించిన క్షణాలతో గుర్తుండిపోతాయి. అలాంటి పాత్రలకు తనదైన హాస్యాన్ని, సహజత్వాన్ని అద్దే నటుడు అల్తాఫ్? సలీమ్ . చిన్న పాత్రలతో సినీ ప్రయాణం మొదలుపెట్టి, నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు దర్శకుడిగానూ సత్తా చాటుతున్నారు. 'ప్రేమమ్'తో మొదలైన ఆయన ప్రయాణం 'ప్రేమలు'తో మరో స్థాయికి చేరింది. ఆ తర్వాత వరుస చిత్రాల్లో విభిన్న పాత్రలు చేస్తూ, మరోవైపు దర్శకత్వంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ముందుకు సాగుతున్న మల్టీటాలెంటెడ్ అల్తాఫ్ జర్నీ ఇది.

కేరళలో జన్మించిన అల్తాఫ్ సలీమ్ చిన్నతనం నుంచే సినిమాపై ఆసక్తి పెంచుకున్నాడు. ఆ ఆసక్తినే కెరీర్‌గా మలుచుకున్నాడు. నటనతోపాటు కథలు చెప్పాలనే తపన ఆయనలో మొదటినుంచే ఉండేది. అదే తర్వాత ఆయనను నటుడిగానే కాకుండా రచయితగా, దర్శకుడిగా కూడా నిలబెట్టింది. 2015లో వచ్చిన 'ప్రేమమ్' అల్తాఫ్? సినీ ప్రయాణానికి కీలకమైన ఆరంభం. అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో ఆయన జహంగీర్ పాత్రలో కనిపించారు. పాత్ర నిడివి పెద్దది కాకపోయినా అల్తాఫ్? తన సహజమైన హావభావాలు, హాస్యభరితమైన నటనతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాడు. ఆ సినిమా సక్సెస్‌తో మరిన్ని అవకాశాలు వచ్చాయి.

### ఒక్కో పాత్రతో గుర్తింపు..

'ప్రేమమ్' తర్వాత అల్తాఫ్? 'సఖావు', 'ఒరు అదార్ లవ్', 'లవర్స్ డే', 'ఆపరేషన్ జావా', 'ముకుందన్ ఉన్ని అసోసియేట్స్', 'పాచువుమ్ అద్భుత విలక్కుమ్' వంటి సినిమాల్లో విభిన్న పాత్రలు పోషించారు. ఆయన నటనలో ప్రధానంగా కనిపించే అంశం సహజత్వం. పాత్ర ఎంత చిన్నదైనా దాన్ని అతిగా చూపించకుండా, కథకు అవసరమైన స్థాయిలోనే నటించడం ఆయన ప్రత్యేకతగా మారింది. అయితే అల్తాఫ్? లక్ష్యం నటుడిగా అవకాశాలు పొందడానికే పరిమితం కాలేదు. తెరపై ఇతరులు రాసిన కథల్లో పాత్రలు పోషించడంతోపాటు, తానే కథ చెప్పాలనే కోరిక ఆయనను దర్శకత్వం వైపు నడిపించింది.

### మెగాఫోన్ పట్టిన తొలి అడుగు

2017లో 'న్జండుకలుడే నాటిల్ ఒరిడవేళ'తో అల్తాఫ్? దర్శకుడిగా పరిచయమయ్యారు. నివిన్? పౌలీ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ చిత్రం కుటుంబ బంధాలు, అనారోగ్యం, మనుషుల మధ్య అనుబంధాలను కథగా తీసుకుంది. సున్నితమైన అంశాన్ని విషాదభరితంగా కాకుండా హాస్యం, భావోద్వేగాల మేళవింపుతో చెప్పడం ఈ చిత్రంలో కనిపించింది. దర్శకుడిగా తొలి సినిమాతోనే అల్తాఫ్? తన కథ చెప్పే శైలిని పరిచయం చేశారు. సాధారణ జీవితంలోని పరిస్థితుల్లోనే హాస్యాన్ని వెతుక్కోవడం, పాత్రలను సహజంగా చూపించడం ఆయనకు ఇష్టమైన విధానంగా కనిపించింది. తొలి సినిమా తర్వాత కొంత విరామం తీసుకున్న ఆయన.. ఆ సమయంలో నటుడిగా తన ప్రయాణాన్ని కొనసాగించారు.

### నటుడిగా బిజీ.. దర్శకుడిగా మరోసారి

నటుడిగా వరుస అవకాశాలు అందుకుంటున్న సమయంలోనే అల్తాఫ్? మళ్లీ దర్శకత్వం వైపు అడుగేశారు. దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఫహద్ ఫాజిల్, కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'ఒడుమ్ కుతిర చాడుమ్ కుతిర'కు దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలు కూడా ఆయనవే. ఈ సినిమాతో అల్తాఫ్? తన దర్శకత్వ శైలిలో మరో కోణాన్ని చూపించే ప్రయత్నం చేశారు. హాస్యాన్ని ఒకేరకంగా కాకుండా విభిన్న విధానాల్లో ప్రేక్షకులకు అందించాలనే ఆలోచనతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు ఆయన ఇంటర్వ్యూల్లో చెప్పారు. నటుడిగా కెమెరా ముందు అనుభవం, దర్శకుడిగా కెమెరా వెనక అవగాహన.. రెండూ కలిసినప్పుడు వచ్చే ఫలితం ఈ సినిమాలో కనిపించింది.

### వరుస ప్రాజెక్టులతో ముందుకు..

2024 తర్వాత అల్తాఫ్? కెరీర్ మరింత వేగం అందుకుంది. 'మందాకిని', 'అడియోస్ అమిగో', 'విశేషం', 'నునక్కుళి', 'ప్రతిభ ట్యుటోరియల్స్' వంటి చిత్రాల్లో ఆయన నటించారు. ఆ తర్వాత 'ఎన్ను స్వంతం పుణ్యాలన్', 'అన్‌పోడు కన్మణి', 'ఇన్నసెంట్', 'సర్వం మాయ' వంటి చిత్రాల్లోనూ భాగమయ్యారు. 2026లోనూ ఆయన చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నాడు. 'మ్యాజిక్ మష్రూమ్స్', 'మాలీవుడ్ టైమ్స్', 'సీక్రెట్ ఆఫ్ కలింగ', 'ప్లూటో' వంటి చిత్రాలు ఆయన కెరీర్‌లో తాజాగా చేరాయి. వీటితోపాటు మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఆయన ఖాతాలో ఉన్నాయి. ఒకే తరహా పాత్రలతో ఆగిపోకుండా, కథకు తగ్గట్టుగా పాత్రలను ఎంచుకోవడం ఆయన కెరీర్‌లో కనిపించే మరో ప్రత్యేకత.

### 'ప్రేమలు'తో భారీ గుర్తింపు

అల్తాఫ్? కెరీర్‌లో మరో కీలక మలుపు 'ప్రేమలు'. 2024లో విడుదలైన ఈ చిత్రం యువతలో విపరీతమైన ఆదరణ పొందింది. ఇందులో షోభి సర్ పాత్రలో కనిపించిన అల్తాఫ్?.. కథలో ప్రధాన పాత్ర కాకపోయినా తన హాస్యంతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ పాత్రలో ఆయన చూపించిన టైమింగ్, ముఖ కవళికలు, సంభాషణ చెప్పే తీరు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. 'ప్రేమలు' విజయం ఆయనకు దేశవ్యాప్తంగా కొత్త ప్రేక్షకులను పరిచయం చేసింది. అదే సమయంలో 'మందాకిని'లో ఆరోమల్ పాత్రలో ప్రధాన పాత్రధారిగా కనిపించారు. దీంతో కేవలం సహాయ పాత్రలు, హాస్య పాత్రలకే పరిమితమైన నటుడు కాదని నిరూపించుకున్నారు.

# వేల సంవత్సరాలుగా అంతర్వివాహాలు.. భారతీయుల్లో గుండెజబ్బులకు కారణం గుర్తించిన పరిశోధకులు!

ఆరోగ్యంగా, ఎలాంటి చెడు అలవాట్లు లేని యువకులు కూడా హఠాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోతున్న ఘటనలు ఇటీవల ఆందోళన కలిగిస్తున్నాయి. దీనికి కారణం ఏంటని చాలా కాలంగా జరుగుతున్న పరిశోధనల్లో ఒక కీలక విషయం వెలుగులోకి వచ్చింది. భారతీయుల డీఎన్ఏలోనే గుండె జబ్బులకు కారణమయ్యే ఒక బలహీనత ఉందని, అది తరతరాలుగా వస్తోందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

### ఏమిటీ జన్యు లోపం?

పరిశోధనల ప్రకారం, 'వీద్రూజ3' అనే జన్యువులో ఒక నిర్దిష్ట లోపం (25–బేస్–పెయిర్ తొలగింపు) ఉండటమే దీనికి ప్రధాన కారణంగా తేలింది. ఈ జన్యు లోపం గుండె కండరాలు అసాధారణంగా మందంగా మారేలా (కార్డియోమయోపతీ) చేసి, చివరికి గుండె వైఫల్యానికి దారితీస్తుంది. భారత ఉపఖండంలో దాదాపు 4 శాతం మంది ప్రజలు ఈ జన్యు మార్పును కలిగి ఉన్నారని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (జజవీదీ)కి చెందిన శాస్త్రవేత్త కె. తంగరాజ్ బృందం కనుగొంది. ఆశ్చర్యకరంగా ఈ జన్యు మార్పు ఇతర ప్రాంతాల ప్రజల్లో దాదాపుగా కనిపించదు.

### అంతర్వివాహాలే కారణమా?


భారతదేశంలో 4,600కు పైగా సమూహాలు వేల సంవత్సరాలుగా తమ కులం, గోత్రం లేదా తెగలోనే వివాహాలు (అంతర్వివాహాలు) చేసుకుంటున్నాయి. దీనివల్ల కొన్ని హానికారక జన్యువులు ఆయా సమూహాల్లోనే కేంద్రీకృతమై, తర్వాతి తరాలకు సంక్రమిస్తున్నాయని బనారస్ హిందూ యూనివర్సిటీకి చెందిన జ్ఞానేశ్వర్ చౌబే వంటి జన్యు శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.



## ముడతలు,వలయాలు ఇలా తొలగిద్దాం



వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు, కండ్ల కింద వలయాలు అందాన్ని దూరం చేస్తాయి. ఈ ముడతలు,వలయాలను గోరు వెచ్చని నీళ్లు తరిమికొడతాయి. వెడల్పాటి గిన్నెలో గోరువెచ్చని నీళ్లు పోసి..అందులో 20 సెకండ్ల పాటు ముఖాన్ని ఉంచండి. శ్వాస తీసుకోవడం ఇబ్బంది అయితే, పదేసి సెకండ్ల చొప్పున రెండు, మూడుసార్లు ముఖం అంతా మునిగేలా తలను నీళ్లలో ఉంచాలి. తర్వాత మెత్తటి వస్త్రంతో ముఖాన్ని తుడుచుకోవాలి.గోరువెచ్చని నీళ్లతో ముఖం కడగడం వల్ల చర్మం తాజాగా మారి ముడతలు తగ్గుముఖం పడతాయి. మొటిమలు,మచ్చలు కూడాతగ్గతాయి. రక్తప్రసరణ మెరుగై చర్మం మెరుస్తుంది. గోరువెచ్చని నీళ్లు చర్మంపై ఉండే మృతకణాలను తొలగిస్తాయి. దుమ్ము, ధూళి, మేకప్ వల్ల మూసుకుపోయిన స్వేదరంధ్రాలను తెరుస్తాయి. ఫలితంగా చర్మానికి మంచి నిగారింపు వస్తుంది



## ఏడుపూ మంచిదే..!

ఏడుపుకు మనిషికి అవినావ సంబంధం ఉంటుంది. పుట్టినప్పటి నుంచి చనిపోయేవరకు మనిషికి కన్నీళ్లు తోడుగా ఉంటాయి. కష్టాలు, కన్నీళ్లు కామన్ గా వస్తూ ఉంటాయి. బాగా సంతోషం కలిగినా కన్నీళ్లే వస్తాయి... విపరీతమైన బాధలోనూ దు:ఖం పొంగివస్తుంది. అయితే కన్నీరంతా దు:ఖమేమీ కాదు. ఉల్లిపాయలు కోసేటప్పుడు కూడా కన్నీళ్లు వస్తాయి.. అలా అని ఏడుస్తున్నట్లు దాని అర్థం కాదు కదా.

అయితే కొన్ని సందర్భాలలో ఇంట్లో ఎవరైనా ఏడుస్తుంటే ఏడువు ఏం నష్టం లేదు అని అంటుండటం మనం వింటుంటాం. పెద్దలు ఆ మాట ఊరికే అనలేదండోయ్. ఏడుపు వల్ల చాలా ప్రయోజనాలే ఉన్నాయండి. అందుకే ఎంత ఏడిస్తే అంత మంచిది అని అంటుంటారు మన పెద్దలు. సహజంగా ఏడుపు వచ్చేస్తేనే ఏడుపు వల్ల లభించే ప్రయోజనాలను పొందగలుగుతాము. ఏడుపు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టే ఇటీవల కొంతకాలంగా లాఫింగ్ క్లబ్ ల మాదిరిగా క్రయింగ్ క్లబ్ లు కూడా వచ్చేస్తున్నాయి. అయితే అసలు ఏడుపు వల్ల ఏం ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు చూడండి.

### ఏడుపు వల్ల ప్రయోజనాలివే

ఏదైనా గాయం జరిగినప్పుడు నొప్పి తట్టుకోలేక గట్టిగా ఏడ్చేస్తుంటాం. ఇదీ ఒకందుకు మంచిదేనట. కన్నీళ్లలో ఒకరకమైన పెయిన్ కిల్లర్ ఉంటుందట. బాగా ఏడ్చిన తర్వాత నొప్పి తగ్గినట్లు అనిపించడానికి ఇదే కారణం.

ఏడుపు చర్మ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని మీకు తెలుసా? ఏడ్చే సమయంలో మొఖంలో రక్త ప్రసరణ పెరిగి చర్మానికి కొత్త నిగారింపు వస్తుంది. మనసారా ఏడ్చినప్పుడు మనసులోని చేదు జ్ఞాపకాలు మసకబారిపోతున్న ఫీలింగ్ వస్తుంది.

కన్నీళ్లతో పాటు కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ కూడా బయటకి వెళ్లిపోతుంది. అందువల్ల బాగా ఏడ్చిన తర్వాత మనసు తేలికపడుతుంది.

ఏడ్చినప్పుడు కన్నీళ్లు వస్తాయి. కన్నీళ్లు మన కళ్లను పొడిబారనీయవు. బైక్ కు ఇంజిన్ ఆయిల్ ఎలా పనిచేస్తుందో కళ్లకు సహజసిద్ధమైన లూబ్రికెంట్స్ ఇవి. ఎక్కువగా సంతోషంగా ఉంటే మనసారా నవ్వుతాం. ఓ అంచనా ప్రకారం మనసారా నవ్వినప్పుడు 1.3 క్యాలరీలు కరిగిపోతాయి..మనసారా ఏడ్చినప్పుడు కూడా అంతే క్యాలరీలు కరిగిపోతాయంట.

# ధనియాలతో ఇన్ని లాభాలున్నాయా?



మనం ఇంట్లో ఉపయోగించే ఆహార దినుసులలో ధనియాలు ఒకటి. వంటల్లో ధనియాలకు ఉండే ప్రాముఖ్యత అంతా కాదు. ధనియాలు అనేక అనారోగ్య సమస్యలకు మంచి దివ్య ఔషధంలా పనిచేస్తాయి. మన శరీరానికి కావలసిన ఆరోగ్య ప్రయోజనాలను ధనియాలు ఇస్తాయి. ఇక ధనియాలు మనకు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

### మధుమేహం కంట్రోల్ చేసుకోవచ్చు..!




ధనియాలు మధుమేహాన్ని నివారించడానికి అద్భుతంగా పనిచేస్తాయి. మధుమేహం రాకుండా ధనియాలు కాపాడుతాయి. ధనియాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ ను నియంత్రించడానికి ధనియాల పొడిని ఒక గ్లాసు నీళ్లల్లో మరిగించి చల్లార్చి తీసుకుంటే ఎంతో బాగా పనిచేస్తుంది.

అధికంగా ఉంటే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ధనియాలు ఎంతో బాగా ఉపయోగపడతాయి. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పిని తగ్గించడానికి కూడా ధనియాలు ఉపయోగపడతాయి.




### జీర్ణవ్యవస్థకు మేలు

ధనియాలు మన జీర్ణవ్యవస్థను కాపాడతాయి. ధనియాలు మన బరువు తగ్గడానికి ప్రధానంగా దోహదం చేస్తాయి. ధనియాలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అందుకు తగినట్టు మనం ఆహారంలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యానికి ధనియాలు నిజంగా వరం అని చెప్పాలి.

### లివర్ ఆరోగ్యం

ధనియాలు రోజు తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ధనియాలు మన లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మలబద్దకాన్ని నివారిస్తాయి. అనేక చర్మ సమస్యలను తగ్గించడంలో ధనియాలు కీలకంగా పనిచేస్తాయి. గజ్జి, దురదలు, దద్దుర్లు, వాపులు వంటి వాటిని ధనియాలు తగ్గిస్తాయి.



### ధనియాలతో కొలెస్ట్రాల్ కు చెక్


అధిక బరువుతో బాధపడేవారు ధనియాల నీళ్లను తాగడం వల మంచి పయోజనం ఉంటుంది. రకంలో కొలెసాల్

### నార్మల్ పీరియడ్స్ కోసం..

రక్తస్రావం అధికంగా అవుతున్నవారు ధనియాల నీళ్లను మరిగించి తేనె లేదా పటిక బెల్లం కలుపుకుని తాగితే రక్తస్రావం తగ్గి పీరియడ్స్ నార్మల్ గా వచ్చే అవకాశం ఉంటుంది. ధనియాలు మన శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ని ఎదుర్కోవడానికి ఎంతో బాగా ఉపయోగపడతాయి. మన శరీర ఆరోగ్యానికి మాత్రమే కాకుండా చర్మ సౌందర్యానికి




కూడా ధనియాలు ఉపయోగపడతాయి.





## నిద్రతోనే మానసిక ఆరోగ్యం



నిద్ర మన శరీరానికి, మానసిక ఆరోగ్యానికి ఎంతో కీలకమైంది. కాగా నిద్ర తగ్గినా, అస్సలు లేకపోయినా అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. సరైన నిద్ర అనేది శారీరక మానసిక సమస్యలను పరిష్కరిస్తుంది. మన అహారపు అలవాట్లు, నిద్ర మన శారీరక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయి.

అదే విధంగా మన మానసిక ఆరోగ్యం కూడా చాలా ఎక్కువగా ప్రభావితమవుతుంది. నిద్ర మన మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఒత్తిడి మరింతగా పెరిగి డిప్రెషన్ బారీన పడాల్సి వస్తుంది. దీని కారణంగా మానసిక సమస్యలు తలెత్తి జ్ఞాపక శక్తి తగ్గుతుందని మానసిక వైద్యనిపుణులు చెబుతున్నారు.

సుదీర్ఘకాలం నిద్ర లేకపోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయని సైకియాట్రిస్ట్ లు వెల్లడిస్తున్నారు. ఇది పలు సమస్యలకు తగిన పరిష్కారాలకు సరైన నిర్ణయం తీసుకోలేకపోవడంపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది.

నిద్ర సరిపోకపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతుంది. అటువంటి పరిస్థితులలో, మానసికంగా దృఢంగా ఉండటానికి, మానసిక స్థితి నియంత్రణకు ప్రతిరోజు ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర అవసరం అని మానసిక వైద్యనిపుణులు చెబుతున్నారు.

ఇది మెదడు పనితీరుకు మద్దతు ఇవ్వడం, రోజువారీ ఒత్తిడిని తొలగించడానికి ,మానసిక ప్రశాంతతను మెరుగుపరచడమేకాకుండా, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. తద్వారా మానసికంగా హెల్తీగా ఉండొచ్చు. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత నిద్ర అవసరమని వైద్యులు చెబుతున్నారు. మనం నిద్రపోతున్నప్పుడు, మన మెదడుకు జ్ఞాపకాలను నిల్వచేసుకోవడానికి, భావోద్వేగాలను ప్రాసెస్ చేయడానికి కోలుకోవడానికి అవకాశం ఉంటుంది.

నిద్ర లేకపోవడంఅనేది నిద్ర ఈ ప్రక్రియలకు అంతరాయం కలిగిస్తుంది. దీని కారణంగా దేని మీద శ్రద్ధ పెట్టలేరు.



# శ్రీలంకపై పడిక్కల్ హవా.. వరుసగా రెండో టెస్టులోనూ సెంచరీ

- శ్రీలంకతో రెండో టెస్టులోనూ సెంచరీ చేసిన దేవదత్ పడిక్కల్
- 73 ఓవర్లలో భారత్ స్కోరు 271/3
- అర్ధశతకంతో రాణించిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్
- జడేజాతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పడిక్కల్
- తొలి టెస్టులోనూ 167 పరుగులతో భారీ సెంచరీ చేసిన పడిక్కల్



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంకతో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 167 పరుగుల భారీ శతకంతో ఆకట్టుకున్న పడిక్కల్, కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టులోనూ సెంచరీతో కదం తొక్కాడు. అతని అద్భుత ఇన్నింగ్స్ సాయంతో, తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు పటిష్ఠ స్థితిలో నిలిచింది.కొలంబోలోని సింహాళీస్ స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో నేడు ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లుగా బరిలోకి దిగిన యశస్వి జైస్వాల్ (45), కేఎల్ రాహుల్ (18) మోస్తరు స్కోర్లు సాధించారు. జైస్వాల్ దూకుడుగా ఆడినా, భారీ స్కోరు చేయలేకపోయాడు. రాహుల్ మరోసారి నిరాశపరిచాడు. కేవలం 66 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును పడిక్కల్ ఆదుకున్నాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి పడిక్కల్ కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 120 పరుగులు జోడించారు. ఈ క్రమంలో గిల్ (50) బాధ్యతాయుతమైన అర్ధశతకం పూర్తి చేసుకోగా, పడిక్కల్ తన క్లాస్ బ్యాటింగ్‌తో అలరించాడు. గిల్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ (3) గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అనంతరం రవీంద్ర జడేజాతో కలిసి పడిక్కల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు.

ప్రస్తుతం పడిక్కల్ 185 బంతుల్లో 12 ఫోర్లతో 111 పరుగులు, జడేజా 45 బంతుల్లో 31 పరుగులతో క్రీజులో ఉన్నారు. వీరిద్దరూ అప్పటికే అజేయంగా 64 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. భారత్ 73 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసి భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. శ్రీలంక బౌలర్లలో అసిత్ ఫెర్నాండో రెండు వికెట్లు తీయగా, లహిరు కుమార ఒక వికెట్ పడగొట్టాడు.

# భారత్-శ్రీలంక టెస్టులో ఉద్రిక్తత.. బౌలర్‌పైకి దూసుకెళ్లిన యశస్వి జైస్వాల్

- భారత్-శ్రీలంక రెండో టెస్టులో చోటుచేసుకున్న ఘటన
- ఔటయ్యాక బౌలర్ ఫెర్నాండోతో జైస్వాల్ తీవ్ర వాగ్వాదం
- ఒకరినొకరు ఎదుర్కొని తలలతో ఢీకొన్నంత పనిచేసిన ఆటగాళ్లు
- వికెట్‌కు ముందు ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ హ్యాట్రిక్ ఫోర్లు




**హైదరాబాద్ పెన్ పవర్:** కొలంబో వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న సిరీస్‌లోని చివరి టెస్టు మ్యాచ్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, లంక పేసర్ అసిత ఫెర్నాండో మధ్య మైదానంలో తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆదివారం మ్యాచ్ తొలి రోజు లంచ్ విరామానికి కొద్దిసేపటి ముందు ఈ ఘటన చోటుచేసుకుంది.టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ ఇన్నింగ్స్ 17వ ఓవర్ చివరి బంతికి, ఫెర్నాండో అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను బౌల్డ్ చేశాడు. అయితే, వికెట్ పడిన వెంటనే మైదానంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. శ్రీలంక ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, యశస్వి డగౌట్ వైపు వెళుతున్న క్రమంలో అసిత ఫెర్నాండో కొన్ని వ్యాఖ్యలు చేశాడు. దీంతో జైస్వాల్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి అతడిని నిలదీశాడు.ఆగ్రహానికి గురైన జైస్వాల్, బౌలర్ ఫెర్నాండో వైపు దూసుకెళ్లి వాగ్వాదానికి దిగాడు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం ముదరడం, ఒకరికొకరు అత్యంత సమీపంలోకి రావడంతో మైదానంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ గొడవకు ముందు, ఫెర్నాండో బౌలింగ్‌లోనే జైస్వాల్ వరుసగా మూడు బంతుల్లో మూడు బౌండరీలు బాదాడు. ఆ తర్వాత బంతికే యశస్వి అవుట్ కావడంతో ఫెర్నాండో దూకుడుగా సంబరాలు చేసుకోవడం, లంక ఆటగాళ్ల వ్యాఖ్యలు జైస్వాల్ ప్రతిస్పందనకు కారణమయ్యాయి. ఈ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 53 బంతులు ఎదుర్కొని 9 ఫోర్ల సాయంతో 45 పరుగులు చేసి వెనుదిరిగాడు.

# బంగ్లాదేశ్ సరికొత్త చరిత్ర.. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తొలిసారిగా టాప్-6



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు టెస్ట్ ఫార్మాట్‌లో సరికొత్త చరిత్రను లిఖించింది. ఐసీసీ ఆదివారం విడుదల చేసిన తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంకును కైవసం చేసుకుంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్ జట్టు తొమ్మిదో స్థానాన్ని దాటి పైకి రావడం ఇదే ప్రప్రథమం కావడం విశేషం. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో చారిత్రక ప్రదర్శన కనబరచడమే ఈ ఘనతకు కారణమైంది.ఇటీవల ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను బంగ్లాదేశ్ 1-1తో సమం చేసింది. తొలి టెస్టులో అద్భుత విజయం సాధించి, రెండో టెస్టులో ఓటమిపాలైంది. ఈ ప్రదర్శనతో 78 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానానికి చేరుకుంది. ఈ క్రమంలో వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంక వంటి బలమైన జట్లను వెనక్కి నెట్టింది.

ఈ ఘనతపై బంగ్లాదేశ్ టెస్ట్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో ఆనందం వ్యక్తం చేశాడు. "టెస్టుల్లో ఆరో ర్యాంకుకు చేరుకోవడం కచ్చితంగా శుభవార్తే. ఇది మాకు అతిపెద్ద విజయం" అని వ్యాఖ్యానించాడు. అయితే, రెండో టెస్టులో ఓటమి నేపథ్యంలో, మరింత మెరుగ్గా ఆడి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డాడు.

**తరచుగా పర్యటనలు జరగాలి: కెప్టెన్ శాంటో**

సందర్భంగా శాంటో కీలక విజ్ఞప్తి చేశాడు. ఆస్ట్రేలియా వంటి దేశాల్లో తమ జట్టు తరచుగా పర్యటించాలని కోరాడు. "మేము 23 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ ఆడాం. ఇలాంటి కఠినమైన పరిస్థితుల్లో, నాణ్యమైన జట్టుతో పోటీపడటం అంత సులభం కాదు. ఇక్కడికి తరచుగా వస్తుంటే, మా ఆటగాళ్లకు పరిస్థితులపై అవగాహన పెరుగుతుంది, అనుభవం వస్తుంది" అని అన్నాడు. కేవలం టెస్టులే కాకుండా, వన్డేలు, టీ20ల కోసం కూడా ఆస్ట్రేలియాకు పర్యటించే అవకాశాలు పెంచాలని విజ్ఞప్తి చేశాడు.

**సిరీస్ సాగిందిలా..**

డార్విన్‌లో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ చారిత్రక విజయాన్ని అందుకుంది. ఆస్ట్రేలియా గడ్డపై ఇదే వారి తొలి టెస్ట్ గెలుపు. ఆ మ్యాచ్‌లో తొలుత ఆసీస్‌ను 198 పరుగులకే ఆలౌట్ చేయడంలో హసన్ మహమూద్ (6 వికెట్లు) కీలక పాత్ర పోషించాడు. అనంతరం తంజీద్ హసన్ సెంచరీతో రాణించడంతో బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 426 పరుగుల భారీ స్కోరు సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో 57 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది.అయితే, రెండో టెస్టులో ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. పేసర్ మిచెల్ స్టార్క్ (మ్యాచ్‌లో 10 వికెట్లు) బంగ్లా పతనాన్ని శాసించాడు. అతని ధాటికి బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే, రెండో ఇన్నింగ్స్‌లో 95 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ పర్యటన బంగ్లాదేశ్‌కు ఒకవైపు చారిత్రక ర్యాంకును అందివ్వగా, మరోవైపు కఠిన పరిస్థితుల్లో నిలకడగా రాణించాలంటే మరిన్ని అవకాశాలు అవసరమని గుర్తు చేసింది.

# అనిపిస్తున్న కృతి శెట్టి లేటెస్ట్ పిక్స్.. వీకెండ్ లుక్ చూస్తే ఫిదా కావాల్సిందే!

టాలీవుడ్ లో ఉప్పెన సినిమాలో బెబమ్మగా పరిచయమై తొలి చిత్రంతోనే సౌత్ ఇండియా వ్యాప్తంగా కుర్రకారు గుండెల్లో స్థానం సంపాదించుకుంది కృతి శెట్టి. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, మలయాళ భాషల్లోనూ వరుస సినిమాలు చేస్తూ నేటితరం క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. తాజాగా ఈ భామ 'వీకెండ్ వైబ్స్' అంటూ సోషల్ మీడియాలో షేర్ చేసిన క్యాజువల్, క్లీన్-గర్ల్ లౌంజ్‌వేర్ ఫొటోషూట్ పిక్స్ ఇప్పుడు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతూ అందరినీ ఆకట్టుకుంటున్నాయి.



లైమ్ గ్రీన్ దుస్తుల్లో ఆకట్టుకుంటున్న రాయ్ లక్ష్మి

**సింపుల్ అండ్ స్టైలిష్ లౌంజ్‌వేర్ లుక్:**

తాజా ఫొటోషూట్‌లో కృతి శెట్టి చాలా సింపుల్‌గా, అంతే స్టైలిష్‌గా కనిపిస్తోంది. రిబ్బెడ్ నిట్ క్రాప్డ్ ట్యాంక్ టాప్, దానికి మ్యాచింగ్ వైడ్-లెగ్ నిట్ ప్యాంట్స్ ధరించి ఇంట్లో ప్రశాంతంగా గడిపే క్యాజువల్ వీకెండ్ లుక్‌ను ప్రదర్శించింది. ఇక సన్-హైలైటెడ్ బ్రౌన్ హెయిర్ వేవ్స్ భుజాలపై పడుతుండగా, న్యూడ్ లిప్‌స్టిక్, లైట్ మేకప్‌తో మినిమల్ హై-ఫ్యాషన్ స్ట్రీట్ స్టైల్‌ను ఎంతో పర్‌ఫెక్ట్‌గా మేనేజ్ చేసి అభిమానులను మైమరపింపజేస్తోంది.



**'ఉప్పెన' నుంచి 'మనమే' వరకు బిజీ బిజీ:**

తన డెబ్యూ మూవీ 'ఉప్పెన' నటనకు గాను ఫిల్మ్‌ఫేర్, సైమా వంటి ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్న కృతి, ఆ తర్వాత వరుస ప్రాజెక్టులతో బిజీగా మారింది. ఇటీవలే శర్వానంద్‌తో కలిసి నటించిన 'మనమే' చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇక నటనతో పాటు అందంతోనూ మెప్పిస్తున్న ఈ కన్నడ కుట్టికి దక్షిణాదిలో వరుస అవకాశాలు తలుపు తడుతున్నాయి.

**2040 కాన్సెప్ట్‌తో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ':**

తాజాగా విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్, ఎస్. జె. సూర్యలతో కలిసి ఆమె నటించిన సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' థియేటర్లలోకి వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇక 2040 నాటి టెక్నాలజీ ప్రపంచం నేపథ్యంలో సాగే ఈ సినిమాలో కృతి 'ధీమా' అనే ఆన్‌లైన్ ఇన్‌ఫ్లుయెన్సర్ పాత్రలో కనిపించింది. తన నిజ జీవితానికి దగ్గరగా ఉన్న ఈ పాత్రలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. వెండితెరపై నటనతో అలరించడమే కాకుండా, సోషల్ మీడియాలో తన గ్లామరస్ అండ్ స్టైలిష్ పిక్స్‌తో నిరంతరం అభిమానులకు టచ్‌లో ఉంటోంది కృతి శెట్టి. తక్కువ వయసులోనే అవార్డులు, హిట్లు సాధిస్తూ టాలెంట్, గ్లామర్ రెండింటినీ సమంగా బ్యాలెన్స్ చేస్తున్న ఈ క్యూట్ బ్యూటీ.. రాబోయే రోజుల్లో సౌత్ ఇండస్ట్రీలో మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయం..



అందమైన ఐవరీ రంగు చీరలో అద్భుతంగా కనిపిస్తున్న జాన్వీ కపూర్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965